# Dr.Durgabai Deshmukh Centre for Women's Studies (UGC)
# Andhra University

# DOCUMENTATION OF CENTRE PROGRAMMES (NEWS COVERAGE)

ఆంధ్రజ్యోతి
విశాఖ సిటీ • శనివారం
12 అక్టోబరు 2019
www.andhrajyothy.com

## ఏయూలో ప్రపంచ బాలికల దినోత్సవం




ప్రసంగిస్తున్న ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్

**ఏయూ క్యాంపస్, అక్టోబరు 11 :** డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రా యూనివర్సిటీలోని డీడీడీ సీడబ్ల్యూఎస్ సెమినార్ హాలులో ప్రపంచ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. సెంటర్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ పి.ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మికులు సమాజంలో కనిపిస్తుండడం ఆవేదన కలిగిస్తున్నదన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. బాలికలు చక్కగా చదువుకొని అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ డాక్టర్ అంబేడ్కర్ కాలేజీ ఆఫ్ లా ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, డాక్టర్ సాంబశివరావు, బీజే కిరణ్ ప్రసాద్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
విశాఖపట్నం
సిటీ శనివారం 12 అక్టోబరు 2019 16 పేజీలు


బాలికలతో బృంద చిత్రం

## ఏయూలో జాతీయ బాలికా దినోత్సవం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరై బాలికల అపహరణ, బాల్య వివాహాలు, అసభ్యంగా ప్రవర్తించడం వంటి వాటిపై ప్రసంగించారు. కార్యక్రమానికి ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ సంచాలకులు డాక్టర్ పి.ఉష తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శ్రేయస్సే లక్ష్యం

## ఐసీడీఎస్ పీడీ సీతామహాలక్ష్మి




మద్దిలపాలెం, అక్టోబరు 11 (ప్రభ న్యూస్) : మహిళా శ్రేయస్సే లక్ష్యంగా వైఎస్ఆర్ కిశోర్ వికాస్ అనేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని ఐసీడీఎస్ పీడీ సీతామహాలక్ష్మి అన్నారు. విశాఖ పౌరగ్రంథాలయంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ బాలికలకు న్యాయ హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగివుండాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారు మరిన్ని అవకాశాల్ని అందిపుచ్చుకున్న ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. బాలికలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను

# పౌష్టికాహారంపై అవగాహన అవసరం

## సంచార రథాన్ని ప్రారంభించిన జేసీ-2

గురుద్వారా, న్యూస్‌టుడే: యుక్త వయస్సులో ఉన్న బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై తప్పనిసరిగా అవగాహన అవసరమని సంయుక్త కలెక్టర్-2 సూర్యకళ పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గ్రామస్వరాజ్య సమితి, మహిత ప్లాన్ ఇండియా, జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన 'వైఎస్సార్ కిశోర్ వికాసం' మూడోవిడత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. రానున్న మూడు నెలల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకి బాలికల వికాసానికి సంబంధించి శిక్షణ ఇస్తారన్నారు. ప్రచార రథాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. సంఘం కార్యదర్శి బి.రాము, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి సీతామహాలక్ష్మి, ఆచార్య ఉష పాల్గొన్నారు.



సంచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జేసీ-2 సూర్యకళ

# మహిళల శ్రేయస్సే లక్ష్యం

## ఐసీడీసీ పీడీ సీతామహాలక్ష్మి




**విశాలాంధ్ర బ్యూరో - విశాఖ సిటీ :** మహిళా శ్రేయస్సే లక్ష్యంగా వైఎస్సార్ కిషోర్ వికాష్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని ఐసీడీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీతామహాలక్ష్మి తెలిపారు. విశాఖ పౌరగ్రంథాలయంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికలను న్యాయ హక్కులపై సంపూర్ణమైన అవగాహన కలిగి వుండాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మరిన్నిన అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. బాలికలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని ఐసీడీసీ ద్వారా అమలు చేస్తున్నామని చెప్పారు. ఒంటరి తనానికి లోనూవ్వకుండా ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్వరాజ్య సమితి కార్యదర్శి బి.రాము, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త గురునాధరావు పాల్గొన్నారు.

**చింతపల్లి:** సృష్టికి మూలమైన ఆడదాన్ని గౌరవించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అమ్మాయి దగ్గర నుంచి అమ్మ వరకు అలాగే సోదరి నుండి భార్య వరకు ఇలా ఎన్నో విధాలుగా ఆడది తన బాధ్యతలను నిర్వహిస్తూంది. బాలికలే బరువు అనుకుంటున్న ప్రస్తుత కాలంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటుండడం ఒక రకంగా ఆడవారిని గౌరవించుకోవడమే. ఆడపిల్ల లేని ఇల్లు, సమాజం శూన్యం . ప్రస్తుత ప్రపంచంలో వరకట్న పిశాచి కారణంగా ఆడపిల్లను వద్దనుకుంటున్న వారెందరో. కానీ ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మిగా కీర్తించబడుతున్న రోజుల్లోను మాయదారి మహమ్మారి వరకట్నాల రూపంలో ఆడపిల్లలను వద్దనుకునే స్థాయికి దిగజారింది. ఇటువంటి తరుణంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటూ బాలికలను సంరక్షించుకునే అవసరం ఎంతైనా ఉంది.



సాక్షి 24|7
విశాఖ సిటీ
మంగళవారం, 3, డిసెంబర్, 2019
గరిష్ఠం 30.0° / కనిష్ఠం 24.0°

## తూర్పు విశాఖ

# కుటుంబం నుంచే మార్పు ప్రారంభం కావాలి




సదస్సులో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ

ఏయూక్యాంపస్: మార్పు ముందుగా కుటుంబం నుంచి ప్రారంభం కావాల్సిన అవసరం ఉందని ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ అన్నారు. ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను ముక్తకంఠంతో ఖండించారు. కేంద్రం సంచాలకురాలు డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ దారుణ సంఘటనకు పాల్పడిన వారిని సత్వరం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవడం సిగ్గుచేటన్నారు. మహిళలకు రక్షణగా నిలిచే విధంగా ఉపయుక్తమైన ఫోన్ నంబర్లతో తీర్చిదిద్దిన కరపత్రాలను ప్రిన్సిపల్ విడుదల చేశారు. కార్యక్రమంలో మహిళా యాక్షన్, యాక్షన్ ఎయిడ్, బ్రిడ్స్ ఆర్గనైజేషన్, గ్రామ స్వరాజ్య సమితి, విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధులు నాయుడు, అబ్దుల్లా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పెరుగుతున్న నిరాశ్రయులు



మాట్లాడుతున్న డాక్టర్ ఉష

డాబాగార్డెన్స్: నిరాశ్రయుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ శ్రీనివాస్, ఉమెన్ స్టడీస్ ప్రతినిధి డాక్టర్ ఉష పేర్కొన్నారు. నగరంలోని బీచ్‌రోడ్డు యూత్ హాస్టల్‌లో 'ఎనేబులింగ్ ఇన్‌క్లూజీవ్ సిటీస్ ఫర్ ది హోమ్‌లెస్' పేరిట మహిళా యాక్షన్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిరాశ్రయులకు కావల్సిన సదుపాయాలు అందకపోవడం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు లేకపోవడంతో వచ్చే సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో వై ప్రభాకర్, సీడ్స్ ప్రతినిధి బి హరి వెంకటరమణ, సీఐపీయూ ప్రతినిధి బాలభాను, ఇందు పాల్గొన్నారు.

ఈనాడు
విశాఖపట్నం
సిటీ శనివారం 19 అక్టోబరు 2019 16 పేజీలు

## ఆరోగ్యకర జీవన విధానం అలవర్చుకోవాలి

**ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే:** ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో మహరాణిపేటలోని వర్సిటీ మహిళా వసతి గృహం వద్ద 'హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రాం ఫర్ ఉమెన్' నిర్వహించారు. కార్యక్రమానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యకర జీవన విధానం ఆనందాన్ని నింపుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉష, నెఫ్రాలజీ సమన్వయకర్త ఎస్.వి.కె.భాస్కరరావు, చీఫ్ వార్డెన్ ఆచార్య సునీత, డిప్యూటీ వార్డెన్ డాక్టర్ వినీల కుమారి, డాక్టర్ వినుత, డాక్టర్ సాంబశివరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య వి.కృష్ణమోహన్

ఈనాడు
విశాఖపట్నం

టీ మంగళవారం 26 నవంబరు 2019 12 పేజీలు

## అంతర్జాతీయ హింస వ్యతిరేక దినం

ఏయూ ప్రాంగణం: మహిళలపై హింసను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని పలువురు వక్తలు అన్నారు. సోమవారం ఏయూ మహిళా అధ్యయన కేంద్రంలో మహిళలపై హింసా వ్యతిరేక దినం నిర్వహించారు. ప్రజల ఆలోచనా విధానంలో మార్పుతోనే హింసను నివారించడం సాధ్యపడుతుందన్నారు. లింగ సమానత్వాన్ని తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వక్తలు వివరించారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు పి. ఉష, డాక్టర్ మేరీ సుజాత, ఎం.ఎ, సోషల్ వర్క్, ఎం.ఎ. మహిళ కేంద్రం విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
విశాఖపట్నం

టీ మంగళవారం 3 డిసెంబరు 2019 12 పేజీలు

మంగళవారం 3 డిసెంబరు 2019

## హింసను అరికట్టాలి

ఏయూ ప్రాంగణం: మహిళలపై జరుగుతున్న దాడి, హింసను నిరసిస్తూ ఏయూ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మహిళా యాక్షన్, యాక్షన్ ఎయిడ్, బ్రిడ్స్ సంస్థ, గ్రామ స్వరాజ్య సమితి, విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధులు నాయుడు, అబ్దుల్ రఖీబ్ పాల్గొని ప్రసంగించారు.

సాక్షి 24|7
విశాఖ సిటీ
శనివారం । 7 । డిసెంబర్ । 2019
గరిష్ఠం 28.2° / కనిష్ఠం 18.4

# బాలికల అక్రమ రవాణాను అరికడదాం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మాధవ్

**సీతంపేట(విశాఖ ఉత్తర):** బాలికల అక్రమ రవాణా, మహిళలపై అత్యాచారాలను అరికట్టడం అందరి బాధ్యతని ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, కైలాస్ సత్యార్థి ఫౌండేషన్, ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ సంస్థలు ×బాలికల అక్రమ రవాణా రహిత భారతదేశం₹ అనే అంశంపై నిర్వహించిన ప్రజావాణిలో ఆయన మాట్లాడారు. అక్రమ రవాణాలో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. చట్టసభల్లో పిల్లల అంశాలను ప్రస్తావించి, వాటి పరిశీలనకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి డి.దామోదర్ మాట్లాడుతూ అక్రమ రవాణాదారులు సోషల్ మీడియా ద్వారా యువతకు వల విసురుతున్నారన్నారు. యువత ఇంటర్నెట్ వినియోగం తగ్గించాలని సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు కేసలి అప్పారావు మాట్లాడుతూ పని పేరుతో పిల్లలను గుజరాత్‌కు తరలించడం ఉత్తరాంధ్రలో జరుగుతోందన్నారు. విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కార్యదర్శి బి.హరి వెంకట్ మాట్లాడుతూ టీనేజ్ బాలికలు ఆటోడ్రైవర్లు, మద్య వయస్కుల పరిచయాలతో జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో యూజేఎఫ్ అధ్యక్షుడు ఎం.ఆర్.ఎన్. వర్మ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు శ్యామలారాణి, చైల్డ్ రైట్స్ అడ్వకసీ డైరెక్టర్ తంబి ఫ్రాన్సిస్, ప్రొఫెసర్ ఉష, రఖీబ్, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

విశాఖ సిటీ



16

శనివారం 7 డిసెంబరు 2019

## పిల్లల్ని ఓ కంట కనిపెడుతుండాలి : ఎమ్మెల్సీ మాధవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

**సీతంపేట, డిసెంబరు 6:** సామాజిక మాధ్యమాల ప్రభావం పిల్లలపై పెనుప్రభావం చూపుతున్న నేపథ్యంలో పిల్లల్ని ముఖ్యంగా ఆడపిల్లల్ని తల్లిదండ్రులు ఓ కంట కనిపెడుతూ ఉండాలని ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ సూచించారు. పౌరగ్రంథాలంయలో విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, కైలాష్ సత్యార్థి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'బాలికల అక్రమ రవాణా రహిత భారతదేశం' అనే అంశంపై శుక్రవారం ప్రజావాణి నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాధవ మాట్లాడుతూ ముఖ్యంగా ఆడపిల్లల అక్రమ రవాణాలో ఏపీ ముందు స్థానంలో ఉందని, ఈ నేపథ్యంలో అదృశ్యమైన కేసుల్ని ఆ దృష్టితో చూడాలని కోరారు. యుక్తవయసు మహిళలు ఆటో డ్రైవర్లు, మధ్య వయసు వారితో పరిచయాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి డి.దామోదర్ మాట్లాడుతూ యువత ఇంటర్నెట్‌కు బానిసలైతే దాన్ని తగ్గించే ప్రయత్నం తల్లిదండ్రులు చేయాలన్నారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు కేసలి అప్పారావు, ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షుడు ఎం.ఆర్.ఎస్.వర్మ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శ్యామలరాణి, విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కార్యదర్శి బి.హరి, తంబి ఫ్రాన్సిస్, ర ఫీబ్, డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**విశాఖ తూర్పు**

**నియోజకవర్గం**

## 'వెటర్నరీ డాక్టర్‌పై అత్యాచారం అమానుషం'



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

**వెంకోజీపాలెం, డిసెంబరు 2:** హైదరాబాద్ శంషాబాద్‌లో వెటర్నరీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య అమానుషమని కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ అన్నారు. సోమవారం ఏయూలోని డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌లో 'స్టేటర్ ది సైలెన్స్, స్టాప్ ది వైలెన్స్' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సాంఘికీకరణ ప్రక్రియలో ఇంటి నుంచి మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉషా మాట్లాడుతూ నిందితులకు తక్షణ శిక్ష విధించాలన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా, మహిళలు తమని తాము ఎలా రక్షించుకోవాలి? అనే దానిపై ఆమె చర్చించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా యాక్షన్, యాక్షన్ ఎయిడ్, బ్రెడ్స్ సంస్థ, గ్రామ స్వరాజ్య సమితి, విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ ప్రొటెక్షన్ అబ్దుల్లా, సిబ్బంది, ఎంఏ ఉమెన్స్ స్టడీస్ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి 5

విశాఖ సిటీ • శనివారం
25 జనవరి 2020

www.andhrajyothy.com

## బాలికల హక్కులపై అవగాహన...

జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఏయూలోని డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌లో బాలికల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సెంటర్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ పి.ఉష అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ బాలికా విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం తదితర అంశాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయలక్ష్మి, కాజీ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

విశాఖపట్నం

సిటీ శనివారం 25 జనవరి 2020 16 పేజీలు

# ఏయూలో జాతీయ బాలిక దినోత్సవం



ఏయూ ప్రధాన గెట్ వద్ద నినాదాలు చేస్తు న్న విద్యార్థులు

ఏయూ ప్రాంగణం : ఆంధ్రవిశ్వవిద్యాలయం దుర్గాబాయిదేశ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌లో జాతీయ బాలిక దినోత్సవం జరిగింది. ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఇంఛార్జి సంచాలకులు డాక్టర్ పి. ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డి. జయలక్ష్మి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

★ విద్యార్థి నాయకులు అబ్రహం సుమాల్ ఆధ్వర్యంలో ఏయూ అవుట్ గేట్ వద్ద శుక్రవారం విద్యార్థులు 'సేవ్ గర్ల్స్- సేవ్ నేషన్' అంటూ నినాదాలు చేశారు. బాలికలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని అబ్రహం సుమాల్ అన్నారు.

# ఆంధ్రజ్యోతి



## విశాఖ సిటీ

16

శనివారం 8 ఫిబ్రవరి 2020


## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్ తదితరులు

**ఏయూ క్యాంపస్, ఫిబ్రవరి 7 :** మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ట్రస్టు, ఏయూ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈ నెల 18న వర్సిటీ ప్లాటినం జూబ్లీ అతిథిగృహంలో సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఏయూలో జరిగిన కార్యక్రమంలో సదస్సు వాల్‌పోస్టర్‌ను రిజిస్ట్రార్ కృష్ణమోహన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉష, ట్రస్టు చైర్మన్ ఖాజా రహమతుల్లా, రేష్మా, స్వాతి, దివ్య, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం వార్త

Glorious years



శనివారం 8, ఫిబ్రవరి 2020 | 16 పేజీలు


## మహిళా సాధికారితతోనే సంతులిత అభివృద్ధి

## ఎయు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్



(ప్రభాతవార్త- విశాఖపట్నం)

మహిళా సాధికారితతోనే సంతులిత అభివృద్ధి సాధ్యపడుతుందని ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన తన ఛాంబర్‌లో మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ ట్రస్టు,ఎయు మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ మహిళలకు మరింత భద్రతను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టప్రణాళికలు అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉన్నత విద్యా ఫలాలు మరిన్ని అందాల్సి ఉందన్నారు. అమ్మఒడి పథకం ద్వారా మహిళా సాధికారితకు మరింత అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ట్రస్టు చైర్మన్ ఖాజా రహమతుల్లా, మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ పి.ఉష, సభ్యులు రేష్మ, స్వాతి, దివ్య, మాధురి, సహిమా, విద్యార్థులు పాల్గొన్నారు.


వార్త
CUSTOMER CELL
VISAKHAPATNAM
Asst. Branch Manager
Cell : 98480 39626
9490397771
Circulation officer
cell no. 7995087799

సాక్షి
శనివారం । 8 । ఫిబ్రవరి । 2020
VISAKHA CITY

# మహిళలు అభివృద్ధి సాధించాలి



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న రిజిస్ట్రార్ కృష్ణమోహన్

పెదవాల్తేరు:

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ అన్నారు. ఏయూలో నిర్వహించే సదస్సు వాల్‌పోస్టర్‌ను తన చాంబర్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏయూ ఉమెన్స్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ట్రస్ట్ సహకారంతో ఈ నెల 18వ తేదీన ఏయూ ప్లాటినమ్ జూబ్లీ అతిథి గృహంలో 'మహిళా సాధికారత–మార్పు కోసం' అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుత 21వ శతాబ్దంలో మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో మహిళలు కూడా సమాన అవకాశాలు పొందుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సెంటర్ సభ్యులు రేష్మ, స్వాతి, దివ్య, మాధురి, సహీమా, గులాం అబ్రార్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

విశాఖ సిటీ

16

బుధవారం 19 ఫిబ్రవరి 2020





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వాసిరెడ్డి పద్మ. చిత్రంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు

# మహిళలకు భరోసా దిశ

**కేంద్రం నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమలులోకి..**

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ**

ఏయూ క్యాంపస్, ఫిబ్రవరి 18: రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దిశ చట్టం మహిళల్లో భరోసా, ధైర్యాన్ని నింపుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ప్లాటినమ్ జూబ్లీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ (ఏయూ), మౌలానా అబుల్ కలామ్ అజాద్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సాధికారిత అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ భారతేకే ఏపీ దిశ చట్టం మార్గదర్శకత్వం చూపుతుందని, దీనిపై ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామస్థాయి నుంచి పాఠశాలలు, కళాశాలలు, వర్సిటీల స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. మహిళలంటే సీఎం జగన్‌కు ఎంతో గౌరవమని, అందుకు ఈ చట్టం చేశారని, కేంద్రం నుంచి క్లియరెన్స్ రాగానే ఈ చట్టం అమలులోకి వస్తుందన్నారు.

మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళలకు స్వర్ణ యుగమని, 50 శాతం పదవులను వారికి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. రానున్నది మహిళా రాజ్యమని... దీనివల్ల మహిళా సాధికారిత వస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లకు కూడా ఇలాంటి సదస్సులు నిర్వహించుకోవడం మన వెనుకబడినతనానికి నిదర్శనమన్నారు.

వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ రక్షణరంగంలో మహిళలకు కూడా ప్రాధాన్యం పెరగడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమన్నారు. ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్ అండ్ మానిటరింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్ ఎ.విజయ శారదారెడ్డి, ఏయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వెంకట్రావు, సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉష, డాక్టర్ కాజా రహంతుల్లా, రావూరి సుజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'దిశ మహిళా రక్షణ-మీ భద్రతే మా బాధ్యత' పేరిట లోగోను ఆవిష్కరించారు.

ఈనాడు
విశాఖపట్నం
సిటీ బుధవారం 19 ఫిబ్రవరి 2020 12 పేజీలు

## మహిళలకు అండగా ప్రభుత్వం



ప్రసంగిస్తున్న మంత్రి ముత్తంశెట్టి, చిత్రంలో వాసిరెడ్డి పద్మ, ద్రోణంరాజు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినమ్ జూబ్లీ వసతి గృహంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, మౌలానా అబుల్ కలామ్ అజాద్ ట్రస్ట్ సంయుక్తంగా 'ఎంపవరింగ్ ఉమెన్- ద ఫీచర్ ఈస్ ఫీమేల్ - చేంజ్ ఈస్ ఎవైటెడ్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ 48 గంటల్లో దిశ చట్టం తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ. మహిళలు, విద్యార్థినులు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. 21 రోజుల్లో నిందితులకు శిక్ష పడేలా దిశా చట్టం రూపుదిద్దుకొంటుందన్నారు. విజయశారదా రెడ్డి, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

---

విశాఖపట్నం
వార్త
బుధవారం 19, ఫిబ్రవరి 2020 16 పేజీలు

## మహిళాసాధికారితతోనే దేశ ప్రగతి

**సీఎం జగన్మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి విశేష కృషి**
**-పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు**



4లో

### మహిళాసాధికారితతోనే దేశ ప్రగతి

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మహిళా సాధికారితతోనే దేశ ప్రగతి ముడిపడి ఉంటుందని రాష్ట్ర పర్యాటకశాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. వర్సిటీలోని ప్లాటినం జూబ్లీ అతిథి గృహంలో మంగళవారం ఎయులోని మహిళా అధ్యయన కేంద్రం, మౌలానా అబుల్‌కలామ్ ట్రస్టు సంయుక్తంగా ప్రత్యేక సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్నట్టు చెప్పారు. దిశ చట్టంను యుద్ధప్రాతిపదికన రూపొందించడం ఇందుకు ఉదాహరణగా చెప్పారు. మహిళల సంరక్షణకు విభిన్న పథకాలు ఇప్పటికే ప్రకటించి అమలుచేస్తున్నట్టు చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లోను అభివృద్ధి చెందితేనే దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని చెప్పారు. తన ప్రగతిలో సోదరి, భార్య, కుమార్తె ఎంతో క్రియాశీలక పాత్ర పోషించారని చెప్పారు. విద్యార్థినులు కూడా ఎంతో ధృడసంకల్పంతో విద్యను నేర్చుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. విశాఖలో నైపుణ్య అభివృద్ధి విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఉత్తరాంధ్రకు ఇది ఎంతో మేలు చేస్తుందన్నారు. సిఎం ఆశయాలకు అనుగుణంగా యువత మరింత శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజుశ్రీనివాస్, శారదా రెడ్డి, ఎయు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకటరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ ఉష, ఖాజా రహ్మతుల్లా, గరికిన గౌరి తదితరులు పాల్గొన్నారు.

---

సాక్షి 24 విశాఖ సిటీ
బుధవారం, 19 ఫిబ్రవరి, 2020



మహిళా సాధికారత సదస్సు ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, తదితరులు

## మహిళా సాధికారత దిశగా..

వేధింపులు, అత్యాచారాల కేసుల్లో నిందితులకు సత్వర శిక్షలు పడేందుకు రాష్ట్ర ప్రభుత్వ తెచ్చిన దిశ చట్టం మహిళల భద్రతకు పూర్తి భరోసా ఇస్తుందని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. 'మహిళా సాధికారత-మార్పు కోసం ఎదురుచూపు' అన్న అంశంపై మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమెతో పాటు పాల్గొన్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ పదవుల్లోనూ మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించడం ద్వారా మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. వీఎంఆర్డీయే ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ దిశ చట్టం దేశమంతటికీ ఆదర్శమని కొనియాడారు.

3లో

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
బుధవారం, 19 ఫిబ్రవరి 2020



# మహిళా సాధికారతకు కృషి

## మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 18(ప్రభన్యూస్)ః మహిళలు చట్టసభల్లోను, సమావేశాల్లో ను ఎక్కువగా కన్పించినప్పుడు మహిళా సాధికారిత సాధించినట్లు నని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత మార్పు ఎదురుచూస్తోంది అనే అంశంపై ఒక రోజు సెమినార్ ఏయూ ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈసందర్భంగా మంత్రి సదస్సు ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అందించేందుకు ఎళ్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. మహిళలు చదువు చాలా ముఖ్యమనని, కుటుంబంలో ఉన్న యజమాని ఉన్నత స్థానాలు కు ఎదగాలంటే ఇంట్లో ఉంటే కుటుంబ మహిళలు సహకారం చాలా అవసరంగా తెలిపారు. ఏపి మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన దిశ యాప్ ను మహిళలందరూ తమ తమ సెల్ ఫోన్స్ లలో ఇన్‌స్టార్ చేసుకోవాలని, అలాగే రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిన వివిధ ఉచిత హెల్ప్ లైన్లు నంబర్లు గురించి అందురూ తెలుసుకోవాలని ఏ రకమైన సమస్య ఎదురైనా నెంబర్లుకు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే నెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వస్తుందని, ఈ ఉత్సవాన్ని మహిళలు అందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటారన్నారు. మహిళలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామ్స్ ప్రిన్సిపాల్ ఆచార్య జి. సత్యనారాయణ అధ్యక్షత వహించిన మాట్లాడుతూ కళాశాలలో మహిళా సెల్, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో మరిన్ని సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూ ఇన్ రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె. వెంకటరావు మాట్లాడుతూ మహిళా సాధికారిత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్క ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. విద్యావకాశాలు అనేవి ప్రతి ఒక్కరికి సమానంగా అందించగలగాలని తెలిపారు. ఎపి స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్ మోనటరింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ ఎ విజయశారధారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో వివిధ పురాణాలు ఇతిహాసాలు ఉన్నాయని, వీటిలో ఉన్న వివిధ నీతి కథలను పిల్లలకు తెలియజేసి వారిని బావి భారతపౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. మహిళలపై అకృత్యాలను నిరోదించడానికి మన భారత కుటుంబ వ్యవస్థను సక్రమంగా పాటించవలసిన ఆవశ్యకతను వ్యక్తపరిచారు. డాక్టర్‌దుర్గాబాయ్ దేశ్ ముఖ్ స్టడీ సెంటర్ డైరెక్టర్ ఆచార్య పి. ఉష మాట్లాడుతూ మహిళా సాధికారత అభివృద్ధి మహిళలకు వివిధ రంగాలలో గల అవగాహన కల్గించడానికి స్టడీ సెంటర్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రావూరి సూయెజ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 వ తేదీన విజయవాడలో ఫ్రైడ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మన విశాఖలో క గాడా జరపాలని పిలుపునిచ్చారు. విశాఖ ఎంఎకెఎటి ఛైర్మన్ డాక్టర్ కాజా రహింతుల్లా, ట్రస్టీ డాక్టర్ కె బేగం, డాక్టర్ కె. మేరీ సుజాత, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సాక్షి విశాఖ సిటీ బుధవారం, 19, ఫిబ్రవరి, 2020

# స్వేచ్ఛగా ఎదిగితేనే సంపూర్ణ వికాసం

- బాలికలకు ఆ వాతావరణం కల్పించే బాధ్యత అందరిదీ
- రక్షణ, సమానత్వం ఇచ్చే వ్యవస్థను నిర్మించాలి
- కుటుంబం నుంచి సమాజం వరకు ఆ మార్పు అవసరం
- ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



సదస్సుకు హాజరైన ఆచార్యులు, విద్యార్థులు



సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, మంత్రి ముత్తంశెట్టి తదితరులు

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): బాలికలను స్వేచ్ఛగా ఎదగనిస్తేనే సంపూర్ణ వికాసం సాధ్యమవుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. కుటుంబ స్థాయి నుంచి బాలికలు, మహిళలకు సమానత్వం, రక్షణ కల్పించే వ్యవస్థను నిర్మించుకోవాలని, ఇటువంటి పరిస్థితులను కల్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. 'మహిళా సాధికారత – మార్పు కోసం ఎదురుచూపు' అంశంపై ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో ఏయూ మహిళా అధ్యయన కేంద్రం, మకత్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల, బాలికలను విలువలతో తీర్చిదిద్దే వ్యవస్థను కుటుంబం నుంచి సమాజం వరకు నిర్మించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

## దిశ చట్టం అమలుకు సర్వం సిద్ధం

రాష్ట్రంలో మహిళల భద్రతకు ఉపయుక్తంగా తీర్చిదిద్దిన దిశ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అవసరమైన నిధులను కూడా రాష్ట్రం కేటాయించిందని చెప్పారు. ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్య మంత్రి చేస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి విచారణలో జరుగుతున్న జాప్యాన్ని నివారిస్తూ 21 రోజుల్లో శిక్షపడే విధంగా చట్టం తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. దిశ చట్టం విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కల్పిం

## అక్షరాస్యతతోనే ప్రగతి

వీఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలను అణగదొక్కడం, అకృత్యాలకు పాల్పడటం నేటికీ జరుగుతున్నాయని, వీటిని నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. అక్షరాస్యత ఎంతో అవసరమని, తద్వారా ఆర్థిక స్వావలంబన, ప్రగతి సాధ్యపడతాయన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ మాట్లాడుతూ నైతికత, విలువలపై పురుషులకు కూడా సదస్సులను నిర్వహించాలని సూచించారు.

## కఠిన చట్టాలతోనే మహిళల భద్రత

ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ, మానిటరింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎ.విజయ శారద రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి జననం నుంచి గమనం వరకు సృష్టికి స్త్రీ ఆధారంగా నిలుస్తోందన్నారు. నిర్భయ, దిశ సంఘటనలు కలచివేశాయన్నారు. శిక్ష అమలులో జాప్యం మరిన్ని సంఘటనలు జరగడానికి కారణమవుతోందన్నారు. కఠిన చట్టాలతో మహిళల భద్రత సాధ్యపడుతుందన్నారు.

## మహిళలకు 50శాతం పదవులు

మహిళలకు 50 శాతం పదవులను ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిలుస్తారన్నారు. రానున్న కాలంలో మహిళలే అధికంగా పదవుల్లో దర్శనమిస్తారని, మహిళా రాజ్యం సాకారం అవుతుందన్నారు. మహిళా సాధికారత సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రామ సచివాలయ ఉద్యోగాలలో సైతం పెద్దసంఖ్యలో మహిళలు నియమితులై సేవలు అందిస్తున్నారన్నారు. తన విజయానికి చిన్నతనం నుంచి నేటి వరకు కుటుంబంలో మహిళలు వెన్నంటి నిలచి ప్రోత్సాహం అందించారని అన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకటరావు, మహిళా అధ్యయన కేంద్రం ఇన్‌చార్జి సంచాలకురాలు డాక్టర్ పి.ఉష, మకత్ చైర్మన్ డాక్టర్ ఖాజా, మహిళా కమిషన్ డైరెక్టర్ రావూరి సూయిజ్ ప్రసంగించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, ఆచార్యులు, పరిశోధకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఫోన్ స్థానంలో చిన్న పరికరమైతే బాగుంటుంది



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్ ఎంతో ఉపయోగకరం. ఆపద సమయంలో సత్వరం స్పందించడానికి, పోలీసులకు సమాచారం అందించడానికి బాగుంటుంది. అయితే విపత్కర పరిస్థితుల్లో ఫోన్ వెద

# AU noticeboards to display information on safety apps

## Crimes against women, role of govt. policies discussed at roundtable

SPECIAL CORRESPONDENT
VISAKHAPATNAM

Handouts carrying information about the cellphone apps launched for women in distress seeking help from the police and the phone numbers of police officers will be displayed on the notice boards of all departments of Andhra University.

The handouts were released at a roundtable on 'Shatter the silence, stop the violence' organised by the Durgabai Deshmukh Centre for Women's Studies of Andhra University on Monday.

The speakers at the rountable, students and staff offered their condolences to the veterinary doctor who was raped and murdered in Hyderabad recently.

Describing it as a gruesome incident, AU College of Arts and Commerce principal Satyanarayana opined that the efforts to change in the mindset of people should start from home through child socialisation process.

### Stringent punishment

P. Usha, Director of the Centre Women's Studies stressed on the need for stringent punishment to the culprits, so that such incident was not repeated in the future.

The participants held discussions on the factors encouraging crimes against women, the role of family, society and government policies to prevent it.

Representatives of various NGOs - Mahila Action, Action Aid, BREDS organisation, Grama Swarajya Samithi and Visakha Forum for Child Protection– were among those who participated in the roundtable.

### Justice sought for Hyderabad rape victim

VISAKHAPATNAM

The members of All India Democratic Women's Association (AIDWA) formed a human chain with the students of Kamala Nehru Girls and Co-education Schools in Railway New Colony on Monday, seeking stringent punishment to those involved in the rape and murder of the veterinary doctor in Hyderabad. "Easy availability of liquor and lack of control on pornographic websites are among the factors responsible for the rise in the crimes against women and the governments must act tough on the culprits," said AIDWA State vice-president R.N. Madhavi.

## NEWS COVERAGE

of the Events organized on the Eve of

**INTERNATIONAL WOMEN’S DAY 2020**

**Proposal of**

**POWER WALK**

Proposal of POWER WALK was announced in the Interactive meeting held with the Coordinators of Women Empowerment cells by **Smt.Vasireddy Padma Hon’ble Chairperson AP Mahila Commission** organized by Centre for Women’s Studies Andhra University on 18th Feb.2020.Hon’ble Minister **Sri Muttamsetti Srinivasa Rao** garu initiated the programme.




**RELEASING POWER WALK POSTER**

**3rd March 2020**

# పవర్‌వాక్ పోస్టర్ ఆవిష్కరణ

ఏయూ క్యాంపస్, మార్చి 3 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 7న ఆర్‌కే బీచ్ నుంచి వైఎంసీఏ వరకు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు నిర్వహించనున్న పవర్‌వాక్‌ను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రసాద్‌రెడ్డి దానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు వర్సిటీలోని డాక్టర్ దుర్గాబాయ్ దేష్‌ముఖ్ సెంటర్‌లో వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉష కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కృష్ణమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పి.ఉష తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి తదితరులు

ఆంధ్రజ్యోతి Wed, 04 March 2020
https://epaper.andhrajyothy.com/c/49606788

## 7న బీచ్‌రోడ్డులో పవర్‌వాక్



విశాఖఎడ్యుకేషన్, మార్చి3(ప్రభన్యూస్)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఆర్. కె బీచ్ నుంచి వైఎంసిఎ వరకూ పవర్ వాక్ నిర్వహించనున్నట్లు ఏయూ డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ డైరెక్టర్ డాక్టర్ పి. ఉషా తెలిపారు. ఏయూ ఎఫిలియేషన్ కళాశాలల విద్యార్థులు, మహిళలు పాల్గొంటారన్నారు. ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకూ ఈ వాక్ జరుగుతుందన్నారు. ఈ బ్రోచరు ఆవిష్కరణలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ తదితరులుపాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Wed, 04 March 2020
https://epaper.prabhanews.com/c/4



4 ఆంధ్రజ్యోతి
విశాఖ సిటీ • ఆదివారం
8 మార్చి 2020
www.andhrajyothy.com


కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి

# బీచ్‌రోడ్డులో మహిళా పవర్ వాక్

ఏయూ క్యాంపస్, మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం సాయంత్రం ఆంధ్రా యూనివర్సిటీ డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ నుంచి వైఎంసీఏ వరకు మహిళా పవర్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దిశ చట్టం రావడం వల్ల రాష్ట్రంలో మహిళలకు రక్షణ పెరిగిందని, ప్రతి ఒక్క మహిళ దిశ యాప్‌ను తమ సెల్‌ఫోన్‌కు డౌన్ చేసుకోవాలని కోరారు. మహిళా చట్టాలు సక్రమంగా అమలు జరిగే మహిళలు మరింత రక్షణ ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళల ఆత్మగౌరవం కోసం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ఏయూలోని డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



పవర్‌వాక్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

12 ఆంధ్రజ్యోతి
విశాఖ సిటీ • ఆదివారం
8 మార్చి 2020
www.andhrajyothy.com


దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏయూ రిజిస్ట్రార్

## ఏయూ క్యాంపస్‌లో..

ఏయూ క్యాంపస్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్‌తో మహిళలకు సంపూర్ణ రక్షణ లభిస్తుందని ఏయూ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ అన్నారు. శనివారం ఏయూలోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన తొలుత దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ సత్వర స్పందన ఫలితంగా మహిళలకు రక్షణ లభిస్తుందని, నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మహిళల కోసం అధ్యయన కేంద్రం ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు, ఫోన్ నెంబర్లతో తీర్చిదిద్దిన ప్రత్యేక కరపత్రాన్ని రిజిస్ట్రార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది జహాంఆరా, కేంద్రం డైరెక్టర్ పి.ఉష పాల్గొని ప్రసంగించారు.

విశాఖపట్నం
23 Glorious years

వార్త
ఆదివారం 8, మార్చి 2020
16 పేజీలు

## దిశ యాప్‌తో మహిళల సంపూర్ణ రక్షణ సాధ్యం

### ఎయు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్‌తో మహిళల సంపూర్ణ రక్షణ సాధ్యపడుతుందని ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. శనివారం ఉదయం ఎయులోని దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా దుర్గాబాయ్ దేశముఖ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ సత్వర స్పందన ఫలితంగా మహిళలకు రక్షణ ఇచ్చే ఉద్దేశంతో ముఖ్యమంత్రి స్వీయ పర్యవేక్షణలో ఇది రూపుదిద్దుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. దీంతో నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. మహిళా అధ్యయన కేంద్రం ఆదర్శవంతంగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా ఉద్యోగినులకు చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ చేతులమీదుగా మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు, ఫోన్‌నంబర్లతో తీర్చిదిద్దిన ప్రత్యేక కరపత్రాన్ని ఆవిష్కరించారు.



విశాఖ తూర్పు
ఆంధ్రజ్యోతి 5
విశాఖ సిటీ • ఆదివారం
8 మార్చి 2020
www.andhrajyothy.com



దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏయూ రిజిస్ట్రార్

## మహిళా సాధికారత దేశాభివృద్ధికి సోపానం

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు
- పలు చోట్ల ఘనంగా మహిళా దినోత్సవం

అరిలోవ, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లిన నాడే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ ఆన్స్ స్కూలు ప్రాంగణంలో విశాఖ సహకార పొదుపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధించడం ద్వారా కుటుంబాలు సుఖీక్షంగా ఉంటాయన్నారు. దీని ఫలితం దేశాభివృద్ధిపై ప్రతిఫలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, గాడి సత్యం, జ్యోతి, మూది అప్పారావు, కృష్ణంరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**వెంకోజీపాలెంలో..**

వెంకోజీపాలెం : జీవీఎంసీ 8వ వార్డులో డాక్టర్స్ కాలనీలోని హామీ ప్లే స్కూలులో సైన్స్ ఎగ్జిబిషన్, మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శారీ ఫోల్డింగ్, క్విజ్, బెలూన్‌సిట్టింగ్, మహిళా క్రీడలు నిర్వహించారు. అనంతరం సైన్స్‌ఫెస్ట్ 2020లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన సోలార్ పవర్‌సిస్టం, వైజాగ్ జూ, వాటర్ సైకిల్, రైతుబజార్, ఎబౌట్ వైజాగ్ వంటి విజ్ఞాన దాయక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూలు డైరెక్టర్ కె.సంతోషి, కార్యదర్శి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఏయూ క్యాంపస్‌లో..**

ఏయూ క్యాంపస్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్‌తో మహిళలకు సంపూర్ణ రక్షణ లభిస్తుందని ఏయూ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ అన్నారు. శనివారం ఏయూలోని దుర్గాభాయ్ దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన తొలుత దుర్గాభాయ్ దేశముఖ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ సత్వర స్పందన్న ఫలితంగా మహిళలకు రక్షణ లభిస్తుందని, నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మహిళల కోసం అధ్యయన కేంద్రం ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు, ఫోన్ నెంబర్లతో తీర్చిదిద్దిన ప్రత్యేక కరపత్రాన్ని రిజిస్ట్రార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది జహాఆరా, కేంద్రం డైరెక్టర్ పి.ఉష పాల్గొని ప్రసంగించారు.

**మ్యూజిక్ అండ్ డ్యాన్స్ విభాగంలో..**

ఆంధ్రా యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏయూలోని మ్యూజిక్ అండ్ డ్యాన్స్ విభాగంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వర్సిటీ అకడమిక్ డీన్ కె.వెంకట్రావు, సీనియర్ ఫ్యాకల్టీ శోభాశ్రీ, మ్యూజిక్ అండ్ డ్యాన్స్ విభాగాధిపతి అనూరాధ, బీవోఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.సరస్వతి పాల్గొని ప్రసంగిస్తూ అన్ని రంగాల్లో మహిళల పాత్ర విశిష్టమైందన్నారు.

ఈ సందర్భంగా మ్యూజిక్ విభాగం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఆంధ్రా యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సురేష్, డాక్టర్ డి.సుబ్బారావు, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
విశాఖ
ఆదివారం
మార్చి 8, 2020
16 పేజీలు

## దిశ యాప్‌తో మహిళలకు రక్షణ

### - ఎయు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్



దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్

మద్దిలపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్‌తో సంపూర్ణ రక్షణ లభిస్తోందని ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఎయు దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా దుర్గాబాయి దేశముఖ్ విగ్రహానికి పూమాల వేసారు. అనంతరం మాట్లాడుతూ సత్వర స్పందన ఫలితంగా మహిళలకు రక్షణ లభిస్తోందన్నారు. నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించడం అవసరమన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు. మహిళా అధ్యయన కేంద్రం ఆదర్శవంతంగా నిలవాల్సిన అవసరముందన్నారు. వర్సిటీ మహిళా ఉద్యోగినులకు చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళా న్యాయవాది జహాఆరా, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉషలు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు, ఫోన్ నంబర్లుతో తీర్చిదిద్దిన ప్రత్యేక కర పత్రాన్ని రిజిస్ట్రార్ ఆవిష్కరించారు.

THE HANS INDIA
VISAKHAPATNAM SUNDAY 8 MARCH 2020

# LIQUOR BAN IMPROVED ECONOMIC STATUS OF WOMEN: VASIREDDY

HANS NEWS SERVICE

**Visakhapatnam:** The International Women's Day is observed as a festival in the women-friendly state every day in a year, said AP Mahila Commission Chairperson Vasireddy Padma.

Speaking at a conference, she said the proposed ban on liquor will benefit a lot in the long run. "It will help curtail attacks on women, fill joy in the family and improve the economic status of the families," Padma said. "This is the first state in the country to offer comprehensive protection to women through Disha Act and also ensuring complete prohibition in phases which will benefit the women community at large," she stated.

The chairperson said Disha Act filled in self-confidence among women. "This apart, women are getting 50 per cent reservation in all the sectors. The YSRC government has ensured that women get to benefit in all domains and hence it is being observed as a daily festival in the state," she informed.

Padma announced that 18 Disha police stations will start functioning from International Women's day in the state.

Later, she took part in the 'Power Walk' organised by Andhra University on the Beach Road.




AP Mahila Commission Chairperson Vasireddy Padma taking out a 'Power Walk' along with others, on the eve of International Women's Day in Visakhapatnam on Saturday. *Photo: A Pydiraju*

# ఈనాడు విశాఖపట్నం

సిటీ | ఆదివారం 8 మార్చి 2020 | 24 పేజీలు




దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్

## దిశ యాప్‌తో సంపూర్ణ రక్షణ

ఏయూ ప్రాంగణం: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్‌తో సంపూర్ణ రక్షణ లభిస్తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహానికి పూలమాలవేశారు. కార్యక్రమంలో మహిళా న్యాయవాది జొహెరా, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష ప్రసంగించారు. మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు, ఫోన్ నెంబర్లతో తీర్చిదిద్దిన ప్రత్యేక కరపత్రాన్ని రిజిస్ట్రార్ ఆవిష్కరించారు.

## వాడవాడలా.. వేడుకే...

**నియోజకవర్గంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు**

ఎం.వి.పి.కాలనీ : ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వం, పాటల పోటీలు నిర్వహించారు. ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ జి.ధర్మారావు, సహాయ రిజిస్ట్రార్ ఎ.ఎల్.పి.రావు, తదితరులు పర్యవేక్షించారు.

**ఆరిలోవ:** రెండో వార్డు పరిధిలోని ఆరిలోవ రెండో సెక్టరు ముస్తఫాకాలనీలో ఉన్న సెంట్ ఆన్స్ పాఠశాలలో విశాఖ మహిళా సేవా సంఘం సభ్యులు నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, తెదేపా నాయకులు, న్యాయవాది ఐ.ఎం. అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### వాసిరెడ్డి పద్మకు సన్మానం

పెదవాల్తేరు: రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ సిరిపురం బాలల ప్రాంగణంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పద్మ మాట్లాడుతూ మహిళల భద్రత విషయంలో దిశ చట్టం అమలు చేయడంతో ఏపీ దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.



వాక్‌లో వాసిరెడ్డి పద్మ, వీసీ ప్రసాదరెడ్డి

పెదవాల్తేరు: ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం ఆవరణలో శనివారం సాయంత్రం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయూ వీసీ ప్రసాదరెడ్డితో కలిసి వాక్ నిర్వహించారు.



సాక్షి 24|7 విశాఖ సిటీ

సోమవారం ; 9 ; మార్చి ; 2020

గరిష్ఠం 31.0° / కనిష్ఠం 22.8°

VISAKHA CITY

బీచ్‌రోడ్డులో ర్యాలీ చేస్తున్న మహిళలు, పోలీసులు



సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన

ర్యాలీగా వస్తున్న మహిళా పోలీసులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ ఆర్.కె.మీ



విశాఖ సిటీ సాక్షి

ఆదివారం ; 8 ; మార్చి ; 2020

ర్యాలీని ప్రారంభిస్తున్న వాసిరెడ్డి పద్మ

లికలపై అకృత్యాలను

లుపుతున్న

ర్శన

విమెన్ పవర్‌వాక్‌లో పాల్గొన్న విద్యార్థినులు, పోలీసులు, అధికారులు

సందేహాలు వీడితే..

# ఈనాడు విశాఖపట్నం

సిటీ సోమవారం 9 మార్చి 2020 12 పేజీలు




**సందడి:** మహిళల కోలాటం



నడకను ప్రారంభిస్తున్న పోలీస్ కమిషనర్ ఆర్.కె.మీనా, అధికారులు

## మహిళా శక్తి చాటేలా...

మహిళల రక్షణ కోసం పోలీసుశాఖ నిరంతరం పని చేస్తోందని నగర పోలీసు కమిషనర్ ఆర్.కె.మీనా అన్నారు. ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం వద్ద ఆదివారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన నడక నిర్వహించారు. నడకలో పోలీసు అధికారులు, మహిళలు, యువతులు ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. వై.ఎం.సి.ఎ. వరకు సాగిన నడకలో ఏయూ వీసీ పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి, డీసీపీ-2 ఉదయ్‌భాస్కర్ బిల్లా, మూడో పట్టణ సీఐ కోరాడ రామారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, పెదవాల్తేరు



ప్లకార్డుతో మహిళా పోలీస్



**ఉత్సాహంగా... ఉల్లాసంగా...:** నడకలో పాల్గొన్న మహిళలు

## Women Walk on 8th March 2020

# మహిళలు మరింత ఉన్నతి సాధించాలి

### నగర పోలీసు కమిషనర్ ఆర్కే మీనా

**మహారాణిపేట, మార్చి 8:** మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని మరింత ఉన్నతి సాధించటం ద్వారా సమాజం మరింత అభివృద్ధి సాధిస్తుందని నగర పోలీసు కమిషనర్ ఆర్కే మీనా అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీచ్‌రోడ్‌లో బీచ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. మహిళల రక్షణకు దిశ చట్టం రూపొందించి ప్రత్యేకంగా పోలీసు స్టేషన్లు కూడా ప్రారంభించిందన్నారు. దిశ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తే నిమిషాల వ్యవధిలో రక్షణ కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఉదయభాస్కర్, ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ సీహెచ్ రాఘవేంద్రరావు, తదితరులతో పాటు వివిధ పోలీసు స్టేషన్ల సిబ్బంది. కో ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.



జెండా ఊపి వాక్ ను ప్రారంభిస్తున్న ఆర్కే మీనా

# మహిళా రక్షణే కీలకంగా పనిచేయండి

### బీచ్ రోడ్డులో మహిళా వాక్ ప్రారంభంలో సీపీ ఆర్.కె.మీనా

ప్రభాతవార్త, విశాఖపట్నం

మహిళల రక్షణే కీలకంగా తీసుకుని పోలీసులు పనిచేయాలని అదనపు డీజీపీ నగర పోలీస్ కమిషనర్ ఆర్.కె.మీనా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీనా బీచ్ రోడ్డులో కాళీమాత టెంపుల్ వద్ద జండా ఊపి మహిళావాక్‌ను ప్రారంభించారు. కాళీమాత గుడి నుంచి వైయంసీఏ వరకు నడకలో ఆయన పాల్గొన్నారు. ఈ (మిగతా 4లో...)



**WOMEN WALK**



RONICLE | VISAKHAPATNAM | MONDAY | 9 MARCH 2020



Members of various women's organisations and women police personnel take part in a walkathon organised a
part of International Women's Day on Beach Road in Visakhapatnam on Sunday.

సాక్షి 24|7
విశాఖ సిటీ
ఆదివారం । 8 । మార్చి । 2020
VISAKHA CITY
గరిష్ఠం 30.8° / కనిష్ఠం 25.0°

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# ఆమేయం



విమెన్ పవర్ వాక్‌లో పాల్గొన్న వాసిరెడ్డి పద్మ తదితరులు

సృష్టికి మూలం.. సర్వజీవరాశులకు తల్లి ఆదిశక్తి.. జీవరాశికి నిలువ నీడినిస్తున్న భూమిని భూమాతగా కొలుస్తున్నాం.. తిండి, నీరు, సంపదనిస్తున్న ప్రకృతిని ప్రకృతిమాతగా పూజిస్తున్నాం. వేద కాలం నుంచీ సమాజంలో మహిళకు కల్పించిన ఉన్నత స్థానానికి ఇవే సూచికలు..

ఆధునిక యుగంలోనూ.. ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం.. స్త్రీ పురుషులు సమానమని ఘోషిస్తున్నా.. వాస్తవానికి ఆ పరిస్థితి చాలాకాలం ఎక్కడా కనిపించలేదు. సంప్రదాయాల పేరుతో మహిళను వంటింటికే పరిమితం చేసేశాం. ఇల్లాలి చదువు.. ఇంటికి వెలుగు, రాజకీయ, ఇతర పదవుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వంటి నినాదాలు, నిర్ణయాలు ఎన్ని వచ్చినా.. అవి మహిళలను మహారాణులను చేయలేకపోయాయి. ఇక స్వేచ్ఛావాదంతో గడప దాటి ముందడుగు వేసిన అతివలను హింస, వేధింపులు, లైంగికదాడులు, పని స్థలాల్లో వివక్ష వంటివి సబలలవుదామనుకున్న వారిని అబలలుగానే మిగిల్చేశాయి.

ఈ తరుణంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.. మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా.. మన రాష్ట్రం వరకు అతివలను అందలమెక్కించేందుకు కంకణబద్ధమైంది. ఆర్థిక, రాజకీయ, పాలన, సామాజిక సేవ, కుటుంబ పోషణ రంగాల్లో అపారమైన అవకాశాలు కల్పిస్తోంది.

గ్రామ, వార్డు సచివాలయ, వలంటీర్ పోస్టుల్లో ఇతోధికంగా అవకాశం కల్పించి ప్రభుత్వం పాలనలో భాగస్వాములను చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం విక్రయాలపై ఆంక్షలు, బెల్ట్ షాపుల మూసివేత వంటి నిర్ణయాలతో మహిళల జీవితాలతో కొత్త వెలుగు తెచ్చింది. నానాటికీ పెరుగుతున్న అకృత్యాలు, లైంగిక దాడుల నుంచి రక్షణ కల్పించి, తక్షణ న్యాయం అందజేసేందుకు దిశ చట్టంతో దేశానికే దిశా నిర్దేశం చేసింది. పిల్లల చదువులకు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సాయాన్ని అయా కుటుంబాల్లోని మహిళకే అందజేయడం, వడ్డీ లేని రుణాలతో సొంత కాళ్ల మీద నిలబడేలా ఆర్థిక శక్తినిచ్చింది.

పేదలందరికీ నివేశన స్థలాలు ఇచ్చే బృహత్తర కార్యక్రమంలోనూ వారికే ప్రాధాన్యతనిస్తూ.. మహిళ పేరుతోనూ పట్టాల పంపిణీకి సన్నాహాలు చేస్తూ.. మహిళలను మహాలక్ష్ములను చేసింది.

తాజా స్థానిక సంస్థల ఎన్నికల్లో సగానికి పైగా సీట్లను మహిళలకే రిజర్వ్ చేసి.. రాజకీయశక్తులుగా ఎదిగే అవకాశం కల్పించింది.

ఇలా.. నవశక్తులు, జవసత్వాలు కల్పిస్తూ.. అతివలను ఆమేయ శక్తిమంతులుగా తీర్చిదిద్దుతున్న తీరుపై ప్రత్యేక కథనాలు.. లోపలి పేజీల్లో

–సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం




- అడుగడుగునా సర్కారు అండదండలు
- ప్రతి కార్యక్రమం మహిళా శక్తి పెంపునకే దోహదం
- అంబరస్థాయికి అతివ ఎదుగుదల
- అన్ని రంగాల్లోనూ పురుషులకు ధీటుగా రాణింపు

6,10,11,12, 20లో

ఆంధ్రప్రభ Estd. 1938
Journalism first!
విశాఖపట్నం
VISAKHAPATNAM
ఆదివారం, 8 మార్చి 2020

ఆంధ్రప్రభ ఆదివారం, 8 మార్చి 2020

# మహిళా దినోత్సవం పవర్ వాక్..






విశాఖఎడ్యుకేషన్, మార్చి7(ప్రభన్యూస్): అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకుని సమతా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పవర్ వాక్ శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయరవీంద్ర పాల్గొని పవర్ వాక్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దిశ చట్టాన్ని తీసుకురావడం మంచి పరిణామంగా తెలిపారు. పవర్ కార్యక్రమంలో డైరెక్టర్‌డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి. వెంకటేశ్వరరావు డాక్టర్ బి. రాజేష్ కుమార్ బిఎస్‌సిహెచ్‌ఒడి అరుణ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతరసిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డు కాళీమాత ఆలయం నుంచి పవర్ వాక్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పవర్ వాక్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా సాధికారిత సాదించాలంటే మహిళలు విద్యలో ఉన్నత ప్రతిభ సాదించాలన్నారు. మహిళలు అత్యధిక ప్రాదాన్యతన ప్రభుత్వం ఇస్తుంది. ఈసందర్భంగా మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ డైరెక్టర్ డాక్టర్ పి. ఉషా, పవర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మహిళా ప్రతినిదులు పాల్గొన్నారు.

# NEWS COVERAGE
# 2020-21

ఈనాడు
విశాఖపట్నం

శుక్రవారం 26 ఫిబ్రవరి 2021 సిటీ 5

## మహిళా విద్యను ప్రోత్సహించాలి



ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్

ఏయూ ప్రాంగణం: ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాభాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మహిళ కమిషన్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సహకారంతో గురువారం ఏయూలో ఒకరోజు కార్యశాల నిర్వహించారు. ఇందులో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ క్లబ్ (ఎ.హెచ్.టి.సి.) వాలంటీర్లకు 'మెకానిజమ్స్ టు కర్బ్ ట్రాఫికింగ్' అన్న అంశంపై శిక్షణ ఇచ్చారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా స్థానిక సమస్య కాదని, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల సమస్య అని అన్నారు. దీన్ని అరికట్టడానికి మహిళా విద్యను ప్రోత్సహించాలన్నారు. సహాయ పోలీస్ కమిషనర్ ప్రేమ్ కాజల్, ఎన్.ఎస్.ఎస్. అధికారి డాక్టర్ రమేష్ రెడ్డి, రహిమున్నీసా బేగం, సెంటర్ ఇంచార్జి సంచాలకులు డాక్టర్ పి.ఉష తదితరులు కూడా ప్రసంగించారు.

Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
విశాఖపట్నం
VISAKHAPATNAM
బుధవారం, 19 ఫిబ్రవరి 2020



# మహిళా సాధికారతకు కృషి

## మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి18(ప్రభన్యూస్): మహిళలు చట్టసభల్లోను, సమావేశాల్లో ను ఎక్కువగా కన్పించినప్పుడు మహిళా సాధికారిత సాధించినట్లు నని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖామంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత మార్పు ఎదురుచూస్తోంది అనే అంశంపై ఒక రోజు సెమినార్ ఏయూ ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈసందర్భంగా మంత్రి సదస్సు ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అందించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. మహిళలు చదువు చాలా ముఖ్యమనని, కుటుంబంలో ఉన్న యజమాని ఉన్నత స్థానాలు కు ఎదగాలంటే ఇంట్లో ఉంటే కుటుంబ మహిళలు సహకారం చాలా అవసరంగా తెలిపారు. ఏపి మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన దిశ యాప్ ను మహిళలందరూ తమ తమ సెల్ ఫోన్స్ లలో ఇన్‌స్టార్ చేసుకోవాలని, అలాగే రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిన వివిధ ఉచిత హెల్ప్ లైన్లు నంబర్లు గురించి అందురూ తెలుసుకోవాలని ఏ రకమైన సమస్య ఎదురైనా నెంబర్లుకు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే నెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వస్తుందని, ఈ ఉత్సవాన్ని మహిళలు అందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటారన్నారు. మహిళలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామ్స్ ప్రిన్సిపాల్ ఆచార్య జి. సత్యనారాయణ అధ్యక్షత వహించిన మాట్లాడుతూ కళాశాలలో మహిళా సెల్, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో మరిన్ని సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూ ఇన్ రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య కె. వెంకటరావు మాట్లాడుతూ మహిళా సాధికారిత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్క ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. విద్యావకాశాలు అనేవి ప్రతి ఒక్కరికి సమానంగా అందించగలగాలని తెలిపారు. ఎపి స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్ మోనటరింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ ఎ విజయశారధారెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో వివిధ పురాణాలు ఇతిహాసాలు ఉన్నాయని, వీటిలో ఉన్న వివిధ నీతి కథలను పిల్లలకు తెలియజేసి వారిని బావి భారతపౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. మహిళలపై అకృత్యాలను నిరోదించడానికి మన భారత కుటుంబ వ్యవస్థను సక్రమంగా పాటించవలసిన ఆవశ్యకతను వ్యక్తపరిచారు. డాక్టర్‌దుర్గాబాయ్ దేశ్ ముఖ్ స్టడీ సెంటర్ డైరెక్టర్ ఆచార్య పి. ఉష మాట్లాడుతూ మహిళా సాధికారత అభివృద్ధి మహిళలకు వివిధ రంగాలలో గల అవగాహన కల్గించడానికి స్టడీ సెంటర్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రావూరి సూయెజ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 వ తేదీన విజయవాడలో ప్రైడ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మన విశాఖలో క ూడా జరపాలని పిలుపునిచ్చారు. విశాఖ ఎంఎకెఎటి ఛైర్మన్ డాక్టర్ కాజా రహింతుల్లా, ట్రస్టీ డాక్టర్ కె బేగం, డాక్టర్ కె. మేరీ సుజాత, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారితతోనే దేశ ప్రగతి

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మహిళా సాధికారితతోనే దేశ ప్రగతి ముడిపడి ఉంటుందని రాష్ట్ర పర్యాటకశాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. వర్సిటీలోని ప్లాటినం జూబ్లీ అతిథి గృహంలో మంగళవారం ఏయులోని మహిళా అధ్యయన కేంద్రం, మౌలానా అబుల్‌కలామ్ ట్రస్టు సంయుక్తంగా ప్రత్యేక సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్నట్లు చెప్పారు. దిశ చట్టంను యుద్ధప్రాతిపదికన రూపొందించడం ఇందుకు ఉదాహరణగా చెప్పారు. మహిళల సంరక్షణకు విభిన్న పథకాలు ఇప్పటికే ప్రకటించి అమలుచేస్తున్నట్లు చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లోను అభివృద్ధి చెందితేనే దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని చెప్పారు. తన ప్రగతిలో సోదరి, భార్య, కుమార్తె ఎంతో క్రియాశీలక పాత్ర పోషించారని చెప్పారు. విద్యార్థినులు కూడా ఎంతో దృఢసంకల్పంతో విద్యను నేర్చుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. విశాఖలో నైపుణ్య అభివృద్ధి విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉత్తరాంధ్రకు ఇది ఎంతో మేలు చేస్తుందన్నారు. సిఎం ఆశయాలకు అనుగుణంగా యువత మరింత శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, వియంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజుశ్రీనివాస్, శారదా రెడ్డి, ఏయు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకటరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ ఉప, ఖాజా రహ్మతుల్లా, గరికిన గౌరి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

విశాఖ సిటీ

16

బుధవారం 19 ఫిబ్రవరి 2020

www.andhrajyothy.com



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వాసిరెడ్డి పద్మ. చిత్రంలో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు

# మహిళలకు భరోసా దిశ

**కేంద్రం నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమలులోకి..**

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ**

**ఏయూ క్యాంపస్, ఫిబ్రవరి 18:** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దిశ చట్టం మహిళల్లో భరోసా, ధైర్యాన్ని నింపుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ప్లాటినమ్ జూబ్లీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ (ఏయూ), మౌలానా అబుల్ కలామ్ అజాద్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సాధికారిత అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ భారతికే ఏపీ దిశ చట్టం మార్గదర్శకత్వం చూపుతుందని, దీనిపై ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామస్థాయి నుంచి పాఠశాలలు, కళాశాలలు, వర్సిటీల స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. మహిళలంటే సీఎం జగన్‌కు ఎంతో గౌరవమని, అందుకు ఈ చట్టం చేశారని, కేంద్రం నుంచి క్లియరెన్స్ రాగానే ఈ చట్టం అమలులోకి వస్తుందన్నారు.

మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళలకు స్వర్ణ యుగమని, 50 శాతం పదవులను వారికి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. రానున్నది మహిళా రాజ్యమని... దీనివల్ల మహిళా సాధికారిత వస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లకు కూడా ఇలాంటి సదస్సులు నిర్వహించుకోవడం మన వెనుకబడినతనానికి నిదర్శనమన్నారు.

వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ రక్షణరంగంలో మహిళలకు కూడా ప్రాధాన్యం పెరగడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమన్నారు. ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్ అండ్ మానిటరింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్ ఎ.విజయ శారదారెడ్డి, ఏయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వెంకట్రావు, సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉష, డాక్టర్ కాజా రహంతుల్లా, రావూరి సుజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'దిశ మహిళా రక్షణ-మీ భద్రతే మా బాధ్యత' పేరిట లోగోను ఆవిష్కరించారు.

విశాఖపట్నం వార్త
24 Glorious years
మంగళవారం 10, నవంబర్ 2020 12 పేజీలు



# మహిళలపై జరుగుతున్న దాడులకు కారణాలపై శాస్త్రీయ అధ్యాయనం జరపాలి

## వర్సిటీ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

అల్లిపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని వీటికి కారణాలపై శాస్త్రీయ అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం నిర్వహించిన ఒకరోజు వెబినార్ క్రైం ఎగెనెస్ట్ విమెన్ రేప్ అండ్ బ్రూటల్ కిల్లింగ్=లీగల్ పర్స్పెక్టివ్ ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ మహిళలపై దాడులకు గల కారణాలను శాస్త్రీయంగా అధ్యయంన జరిపి ప్రభుత్వానికి అందించాలని సూచించారు. తద్వారా పాలకులు మరింత పటిష్ట చర్యలు చేపట్టడం సాధ్యపడుతుందన్నారు.ఏపి మహిళా కమీషన్ చేడుతోందన్నారు. దిశ యాప్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఏపి సివిడి సైబర్ క్రైమ్ వి భాగం ఎస్సై జి ఆర్ రాధిక మాట్లాడుతూ యువత ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. స్వీయ రక్షణ విద్యలను అభ్యసించాలన్నారు. కేంద్రం ఇంచార్జి సంచాలకులు డాక్టర్ పి.ఉషా మాట్లాడుతూ



మహిళల బద్రత, రక్షణకు, సాధికారతకు తమ కేంద్ర పనిచేస్తోందన్నారు. న్యాయవాది రహమున్నీసా బేగం దిశ చట్టంతో పాటు మహిళల రక్షణకు ఉపకరించే చట్టాలపై అవగాహన కల్పించారు.

Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
విశాఖపట్నం
VISAKHAPATNAM
మంగళవారం, 10 నవంబర్ 2020

# శాస్త్రీయ అధ్యయనం చేయాలి

## వీసీ ప్రసాదరెడ్డి



విశాఖఎడ్యుకేషన్, నవంబర్9(ప్రభన్యూస్):మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని, వీటికి కారణాలపై శాస్త్రీయ అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయనం కేంద్రం నిర్వహించిన ఒక రోజు వెబినార్ క్రైం ఎగెనెస్ట్ విమెన్ రేప్ అండ్ బ్రూటల్ కిల్లింగ్ లీగలల్ పర్స్పెక్టివ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ మహిళలపై దాడులకు గల కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం జరిపి ప్రభుత్వానికి అందించాలని సూచించారు. తద్వారా పాలకులు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టడం సాధ్యపడుతుందన్నారు. ఏపి మహిళా కమిషనర్ డైరెక్టర్ రావూరి సూయిజ్ మాట్లాడుతూ సామాజిక దురాగతాలకు అడ్డుకట్ట వేసే విధంగా అవసరమైన చర్యలను మహిళా కమీషన్ చేపడుతోందన్నారు. దిశ యాప్ ఎంతో ఉప యుక్తంగా నిలుస్తుందన్నారు. ఏపి సిఐడి సైబర్ క్రైమ్ విభాగం ఎస్పీ జి.ఆర్. రాధిక మాట్లాడుతూ యువత ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. స్వీయ రక్షణ విద్యలను అభ్యశించాలన్నారు. కేంద్రం ఇంచార్జి సంచాలకులు డాక్టర్ పి. ఉష మాట్లాడుతూ మహిళల బధ్రత రక్షణకు సాధికారతకు తమ కేంద్రం పనిచేస్తోందన్నారు. న్యాయవాది ర హిమున్నీషా బేగం దిశ చట్టంతో పాటు మహిళల రక్షణకు ఉపకరించే చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ వెబ్‌నార్ లో ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ పి. ఉష, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈనాడు

# విశాఖ తూర్పు

● విశాఖ తూర్పు ● భీమిలి

మంగళవారం 10 నవంబరు 2020

## దాడుల కారణాలపై శాస్త్రీయ అధ్యయనం జరపాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని, వీటి కారణాలపై శాస్త్రీయ అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని ఆంధ్రవిశ్వవిద్యాలయ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళ అధ్యయన కేంద్రం నిర్వహించిన 'క్రైం ఎగెనెస్ట్ ఉమెన్ - రేప్ అండ్ బ్రూటల్ కిల్లింగ్ - లీగల్ పర్‌స్పెక్టివ్' అంశంపై ఒకరోజు వెబినార్‌ను ఆయన ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు గల కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. తద్వారా పాలకులు మరింత పటిష్ఠ చర్యలు చేపట్టడం సాధ్యపడుతుందన్నారు. ఏపీ మహిళా కమిషన్ సంచాలకులు రావూరి సూయిజ్, ఏపీ సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం ఎస్పీ జి.ఆర్.రాధిక, కేంద్రం ఇన్‌ఛార్జి సంచాలకులు డాక్టర్ పి.ఉష, న్యాయవాది రహిమున్నీసాబేగం తదితరులు వెబినార్‌లో పాల్గొన్నారు.

సాక్షి
విశాఖ సిటీ
శుక్రవారం । 20 । నవంబర్ । 2020

# మహిళల భద్రత అందరి బాధ్యత



ఆన్‌లైన్ సదస్సులో ప్రసంగిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూక్యాంపస్: మహిళలకు పూర్తి భద్రత, రక్షణ కల్పించడం అందరి బాధ్యతని, ఏయూ ఆ దిశగా తొలి అడుగు వేస్తోందని వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం, మహిళా కమీషన్ సంయుక్తంగా నిర్వహించిన హ్యూమన్ ట్రాఫికింగ్-ప్రివెన్షన్ మెజర్స్ సదస్సును ఆన్‌లైన్‌లో ఆయన ప్రారంభించారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పి.ఎం.నాయర్ మాట్లాడుతూ సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపడంలో యువత చొరవ చూపాలని సూచించారు. ఏపీ మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ తన సంఘీభావం వ్యక్తం చేసి, మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తెలిపారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఐజేఎం డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ మెర్లిన్ ఫ్రిడా, ఏపీ మహిళా కమిషన్ సంచాలకురాలు రావూరి సూయిజ్, సిస్టర్ సహర మేరీ, న్యాయవాది రెహమున్నీసా బేగం, సరస్వతి అయ్యర్, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష ప్రసంగించారు.

విశాఖపట్నం

వార్త

24 Glorious years



శుక్రవారం 20, నవంబర్ 2020 | 12 పేజీలు


# మహిళల గౌరవం, హక్కులు పరిరక్షించాలి

## వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి



**అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త**

మహిళల గౌరవం హక్కుల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం నిర్వహించిన హ్యూమన్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ మెజర్స్ సదస్సును ఆయన ఆన్‌లైన్ విధానంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు వినియోగవస్తువు కాదన్నారు. వారికి పూర్తి బధ్రత, రక్షణ కల్పించడం మన బాధ్యతగా నిలుస్తుందన్నారు. ఏయూ ఈ దిశగా తొలి అడుగు వేస్తూ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి పిఎం నాయర్ మాట్లాడుతూ సామాజిక సమస్యలను పరిష్కారాలు చూపడంలో యువత ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఏపి మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ పాల్గొని తమ సంఘీభావం వ్యక్తంచేశారు. మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఈకార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సుమత, ఐ.ఎం డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ మెర్లిన్ ఫ్రిడా, ఏపి మహిళా కమీషన్ సంచాలకులు రావూరి సూయిజ్ స్టెల్లా మేరీస్ కళాశాల సోషల్ వర్క్ విభాగాధిపతి మేరీ, న్యాయవాది రెహామున్నీసా బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
విశాఖపట్నం
VISAKHAPATNAM
శుక్రవారం, 20 నవంబరు 2020

# మహిళల గౌరవ హక్కులను పరిరక్షించాలి

**వైస్‌ఛాన్సలర్ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి**



విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 19 (ప్రభన్యూస్): మహిళల గౌరవ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం నిర్వహించిన హ్యూమన్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ మెజర్స్ సదస్సును ఆయన ఆన్‌లైన్ విధానంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు వినియోగ వస్తువు కాదన్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి పి.ఎం. నాయర్, ఏపి మహిళా కమీష నర్ చైర్మన్ వాసిరెడ్డి ప ద్మ, ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, ఐజెఎం డైర క్టర్ ఆఫ్ ఆపరేషన్స్ మెర్లిన్ ఫ్రిడా, ఏపి మహిళా కమిషన్ సంచాలకులు రావూరి సూయిజ్, స్టెల్లా మేరీష్, సిస్టర్ సహాశ మేరీ, న్యాయవాది రెహమున్నీషా బేగం, సరస్వతి అయ్యర్, బి. రాము కేంద్రం సంచాలకులు డాక్టర్ పి. ఉష, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
విశాఖపట్నం
VISAKHAPATNAM
శుక్రవారం, 20 నవంబరు 2020

# మహిళల గౌరవ హక్కులను పరిరక్షించాలి

**వైస్‌ఛాన్సలర్ ఆచార్య వీవీజీడీ ప్రసాదరెడ్డి**



విశాఖఎడ్యుకేషన్, నవంబర్19 (ప్రభన్యూస్): మహిళల గౌరవ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం నిర్వహించిన హ్యూమన్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ మెజర్స్ సదస్సును ఆయన ఆన్‌లైన్ విధానంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు వినియోగ వస్తువు కాదన్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి పి.ఎం. నాయర్, ఏపి మహిళా కమీషనర్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, ఐజెఎం డైరక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ మెర్లిన్ ఫ్రిడా, ఏపి మహిళా కమిషన్ సంచాలకులు రావూరి సూయిజ్, స్టెల్లా మేరీష్, సిస్టర్ సహాశ మేరీ, న్యాయవాది రెహమున్నీషా బేగం, సరస్వతి అయ్యర్, బి. రాము కేంద్రం సంచాలకులు డాక్టర్ పి. ఉష తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి

## విశాఖ సిటీ

శనివారం । 13 । ఫిబ్రవరి । 2021

# సైబర్ నేరాలపై అప్రమత్తత

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): మహిళలు సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ సూచించారు. ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం శుక్రవారం నిర్వహించిన 'సైబర్ క్రైమ్స్-ఇష్యూస్ అండ్ చాలెంజెస్' వెబినార్‌లో ఆమె పాల్గొన్నారు. విద్యావంతులు, యువత సైతం సైబర్ నేరగాళ్ల బారిన పడుతుండడంవల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు, విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ సైబర్ నేరాల తీరుపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు ఫోన్ వినియోగించే సమయంలో వారిని గమనించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన వివిధ కార్పొరేషన్లలో మహిళలను డైరెక్టర్లుగా నియమించారని, వీరికి అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్రకర్మార్కర్, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, ఆచార్య డి.లలిత భాస్కరి, సైబర్ క్రైం సూపరింటెండెంట్ జి.రాధిక, ఏపీ మహిళా కమిషన్ డైరెక్టర్ రావూరి సూయిజ్ తదితరులు ప్రసంగించారు.



వెబినార్‌లో పాల్గొన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, వీసీ ప్రసాదరెడ్డి తదితరులు

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!

విశాఖపట్నం
VISAKHAPATNAM

శనివారం, 13 ఫిబ్రవరి 2021

# ఏయూలో సైబర్ క్రైమ్‌పై వెబ్‌నార్



విశాఖఎడ్యుకేషన్,ఫిబ్రవరి12(ప్రభ న్యూస్): ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ ఇష్యూస్ అండ్ చాలంజస్ పై వెబ్‌నార్ శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఎపి మహిళా కమిషనర్ చైర్మన్ డాక్టర్ పి. వాసిరెడ్డి పద్మ, పాల్గొని వెబ్‌నార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ మానసిక వేధింపుల కారణంగా సైబర్ క్రైమ్‌ల కారణంగా మహిళలు చాలా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేసారు. సమస్యలపై ఎలా స్పందించాలో వివరించడం ద్వారా గ్రామీణ బాలికలను మహిళలను గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం ద్వారా సమస్యలను మరియు భద్రతా చర్యలను మాతృ భాషలో ప్రచారం చేయడం ద్వారా వాటిని సున్నితం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ పద్మ మాట్లాడుతూ కార్పోషన్లు 56 మంది మందికి పైగా మహిళా డైరెక్టర్లు ఉన్నరని, మహిళా అధ్యయన కేంద్రం ద్వారా వారి విధులు బాధ్యతల గురించి శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. విద్యావంతులైన యువ మహిళలు కూడా సైబర్ నేరాల సమస్యలను ఎదుర్కొంటున్నారని నిర్లక్ష్యం కారణంగా నిరాశకు గురయ్యారన్నరు. మహిళలకు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ డైరెక్టర్ డాక్టర్ పి. ఉషా, కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్రకర్మాకర్, ఆచార్య డి. లలితా భాష్కరి, సైబర్ క్రైమ్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ జి. రాధిక, ఎన్. శ్రీధర్, రహీ మ్‌ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14 వెల: ₹ 5.50
DERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOB
విశాఖపట్నం । శనివారం । ఫిబ్రవరి । 13 । 2021 । www.sakshi.com

# సైబర్ నేరాలపై అప్రమత్తత

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): మహిళలు సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ సూచించారు. ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం శుక్రవారం నిర్వహించిన 'సైబర్ క్రైమ్స్-ఇష్యూస్ అండ్ చాలెంజెస్' వెబినార్‌లో ఆమె పాల్గొన్నారు. విద్యావంతులు, యువత సైతం సైబర్ నేరగాళ్ల బారిన పడుతుండడంతో ఎన్నో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు, విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ సైబర్ నేరాల తీరుపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు ఫోన్ వినియోగించే సమయంలో వారిని గమనించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన వివిధ కార్పొరేషన్లలో



వెబ్‌నార్‌లో పాల్గొన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, వీసీ ప్రసాదరెడ్డి తదితరులు

మహిళలను డైరెక్టర్లుగా నియమించారని, వీరికి అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్రకర్మార్కర్, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, ఆచార్య డి.లలిత భాస్కరి, సైబర్ క్రైం సూపరింటెండెంట్ జి.రాధిక, ఏపీ మహిళా కమిషన్ డైరెక్టర్ రావూరి సూయిజ్ తదితరులు ప్రసంగించారు.

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
విశాఖపట్నం
VISAKHAPATNAM
శుక్రవారం, 26 ఫిబ్రవరి 2021

# బాలికల రవాణా నిరోధానికి చర్యలు



విశాఖఎడ్యుకేషన్,ఫిబ్రవరి 25 (ప్రభన్యూస్): బాలికల అక్రమ రవాణాను నిరోధించాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఏయూ రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్ పేర్కొన్నారు. గురువారం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, ఏపీ మహిళా కమిషన్, ఇంటర్నేషనల్ జస్టిక్స్ మిషన్ యుజిసితోపాటు వివిధసంస్థల సహకారంతో వర్కుషాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ అక్రమ రవాణా స్థానిక సమస్యకాదని, ప్రపంచ సమస్యని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వి. ఉషా, విశాఖపట్నం ఏసీపీ ప్రేమ్ కాజల్, డాక్టర్ రమేష్ రెడ్డి, జి. ఫెన్ని, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సాక్షి
విశాఖ సిటీ
శుక్రవారం । 26 । ఫిబ్రవరి । 2021

## సమన్వయంతో మానవ అక్రమ రవాణా నివారణ



విద్యార్థినికి సర్టిఫికెట్ అందిస్తున్న రిజిస్ట్రార్ కృష్ణమోహన్ తదితరులు

ఏయూక్యాంపస్: దేశాల మధ్య సమన్వయంతో మానవ అక్రమ రవాణాను నివారించాలని ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ సూచించారు. ఏయూ మహిళా అధ్యయన కేంద్రంలో ఏపీ మహిళా కమీషన్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా గురువారం ఏయూతో నిర్వహించిన మెకనిజం టు కర్బ్ హ్యూమన్ ట్రాఫికింగ్ సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏసీపీ ప్రేమ్‌కాజల్, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి
## విశాఖ సిటీ

మంగళవారం । 24 । ఆగస్టు । 2021


# మహిళా భద్రతకు కఠిన చట్టాలు అమలు

- అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెనుముప్పు
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



దిశ యాప్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వాసిరెడ్డి పద్మ, ఏయూ వీసీ ప్రసాదరెడ్డి తదితరులు

**ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు):** మహిళల రక్షణకు పటిష్ట చట్టాలను, వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి, అమలు చేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ఏయూ అనుబంధ కళాశాలల్లో 'మహిళల వేధింపుల నిరోధకానికి అంతర్గత కమిటీ'ల(ఐసీసీ) అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ మహిళలకు సైతం సమాన హక్కులు కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి కృషిచేస్తున్నారన్నారు. కళాశాల స్థాయిలో ఏర్పాటు చేసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ(ఐసీసీ)లు ఎంతో పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమస్య తీవ్రతను, బాధితుల మనోవేదనను అర్థం చేసుకునే ప్రయత్నం జరగాలని సూచించారు. ఇటీవల కాలంలో జరిగిన సంఘటనలు ఉదహరిస్తూ అపరిచిత వ్యక్తులతో సామాజిక మాధ్యమాల్లో పెరుగుతున్న పరిచయాలు మహిళలకు ముప్పు తెస్తున్నాయని అన్నారు. సామాజిక మాధ్యమాలలో స్నేహం పేరుతో పరిచయం అవుతున్న వ్యక్తుల అసలు రూపాన్ని గుర్తించడం మహిళలకు కష్టమవుతోందని, అంతలోనే జగరాల్సిన నష్టం జరిగిపోతోందన్నారు. ఇటువంటి పరిచయాల విషయంలో ఆచితూచి అడుగేయాలన్నారు. మహిళల రక్షణ బాధ్యతను విద్యా సంస్థలు స్వీకరించాలని, విద్యార్థులకు సైతం కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యయన కేంద్రం తీర్చిదిద్దిన రెండు పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఏయూలో ఆన్‌లైన్ విధానంలో ఫిర్యాదులను స్వీకరించే వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. వర్సిటీ పరంగా మహిళల భద్రతకు కఠిన నిర్ణయాలను తీసుకోవడం జరుగుతోందన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయలక్ష్మి మాట్లాడుతూ బాధితులకు కవచంగా ఐసీసీ నిలవాలని సూచించారు. మహిళా కమిషన్ డైరెక్టర్ రావూరి సూయిజ్ మాట్లాడుతూ పోష్ చట్టం అమలు, ఆవశ్యకతలను వివరించారు. ఏయూ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకుడు డాక్టర్ పి.ఉష, ఐసీడీఎస్ పీడీ సీతామహాలక్ష్మి, ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, పాలక మండలి సభ్యులు టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్, డీన్ ఆచార్య టి.షారోన్ రాజు, మహిళా నాయకురాలు పి.రమణికుమారి, వర్సిటీ ఆచార్యులు, వర్సిటీ అనుబంధ కళాశాలల ఐసీసీ సభ్యులు పాల్గొన్నారు.

**నేడు మహిళా సాధికారతపై చర్చా కార్యక్రమం**

మహిళల సమస్యలు, సాధికారతపై వివిధ రంగాల నిపుణులు, మేధావులతో మంగళవారం ఉదయం 10 గంటలకు మేఘాలయ హోటల్‌లో చర్చా కార్యక్రమం నిర్వహించనున్నారు.

# విశాఖపట్నం వార్త



మంగళవారం 24, ఆగస్టు 2021 7

## పని ప్రదేశంలో మహిళలపై సెమినార్



**అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త**

జాతీయ మహిళ కమిషన్ వారితో కలిసి ఆంధ్రప్రదేశ్ మహిళ కమిషన్ ఏర్పాటు చేసిన పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేధింపులు నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రవిశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో జరిగిన సెమినార్ లో ఏపీ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ పివిజిడి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలను ఖండించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. దిశా యాప్ పై మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దిశా యాప్ ను స్త్రీలు ఏవిధంగా వినియోగించాలి అన్న విషయాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో మహిళా కమిషన్ మెంబర్ జయశ్రీ , వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణీకుమారి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు





రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మకు నివేదిక అందిస్తున్న ఉష

ఏయూ క్యాంపస్: రాష్ట్రంలో మహిళలు, యువతుల రక్షణకు చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలపై తయారు చేసిన నివేదికను ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకురాలు డాక్టర్ పి.ఉష విజయవాడలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మకు అందజేశారు. మహిళల రక్షణ, భద్రతకు ఉపయుక్తంగా 15 సూచనలు దీనిలో పొందుపరిచారు. డిగ్రీ వరకు నైతిక విలువలు బోధన చేయడం, గ్రామ, పట్టణాలలో అవగాహన కార్యక్రమాల నిర్వహణ, స్వచ్ఛంద సంస్థల సహకారం స్వీకరించడం వంటి చర్యలు తీసుకోవాలని నివేదకలో పేర్కొన్నారు. కార్మిక సంక్షేమ శాఖ, ప్రకటనలు, చైతన్య కార్యక్రమాలు, లింగ సమానత్వంపై పాఠశాల, కళాశాలల్లో అవగాహన, సమస్య ఉత్పన్నమైనప్పుడు నిందితులకు కఠినంగా శిక్షించడం, శిక్షణలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు తదితర సూచనలు చేశారు.



...త్తుల్లో దాడులను నియంత్రించడా
...ర్గం... చర్యలు కఠినంగా తీసుకోవ
...తక్షణం స్పందించి చర్యలు తీసుకోవ
...మే. లైంగిక వేధింపుల విషయంలో
...గురించి వాళ్లకు తెలియచేసే
...స్తోంది సబల. అలాగే మహిళకు
...ంపుల్లో తరాలుగా ఎదురవుతున్న
...ంటే... ఇప్పుడు టెక్నాలజీ ఆధా
...తోడయ్యాయి. ఈ సైబర్
...ాల బారిన పడకుండా మహిళ
...టే ఆ నేరాల పట్ల అవగాహన
...లైన మార్గం. ఈ చట్టాల మీద,
...న్యం కలిగించే పోస్టర్లను
...సలో అతికించడంతోపాటు అంగ
...ర్ల సహాయంతో గ్రామీణ మహి
... పంపిణీ చేస్తోంది 'సబల'.
... ఉన్న ఫోన్ ద్వారా సమాచా
...నికి, సమస్యను తెలియాల్సిన
... సులువుగా వాట్సాప్
... అందుబాటులోకి తెచ్చింది.

...ద్దాం!

...ఈ ఉద్యమాన్ని గ్రామస్థాయికి
...కమిషన్ ఉద్దేశం. అత్యాచా
..., హింసను ఎదు
...అనరగా ఉన్న చట్టా
...ి. బాధితుల్లో, బాధిత

## 'సబల' పోటీలు!



ఉమెన్ సేఫ్టీ, సెక్యూరిటీ, దిశ చట్టం గురించి స్కూళ్లు, కాలేజీల్లో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించడానికి ప్రయత్నాలు మొదలు పెడుతున్నాం. పిల్లలకు ఒక విషయాన్ని పదిసార్లు పాఠం చెప్పినట్లు చెప్పడం కంటే ఒక పోటీ ద్వారా వాళ్ల మెదడులో ఆ అంశం ఎక్కువ కాలం నిక్షిప్తమై ఉంటుంది. ఈ పోటీలు అమ్మాయిలకు మాత్రమే పరిమితం కాదు, అబ్బాయిలకు కూడా. రాబోయే తరాలు కూడా ఇదే విషయం మీద శక్తియుక్తులను ధారపోయకుండా ఈ సమస్య ఈ తరంతో ఆగిపోవాలంటే... అమ్మాయిలను చైతన్యవంతం చేయడంతోపాటు అబ్బాయిలను సెన్సిటైజ్ చేయడం కూడా అవసరం.

– వాసిరెడ్డి పద్మ
చైర్‌పర్సన్, మహిళాకమిషన్, ఆంధ్రప్రదేశ్

...బదిలీలు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## దిశ యాప్-మహిళా భద్రతపై పోటీలు రేపు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం, రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్తంగా విద్యార్థులకు 'దిశ యాప్-మహిళలు, బాలికల భద్రత' అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను శుక్రవారం నిర్వహించనున్నట్టు కేంద్రం సంచాలకురాలు డాక్టర్ పి.ఉష ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ విద్యార్థులు, అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చునన్నారు. వ్యాసరచన పోటీలు తెలుగు, ఆంగ్ల భాషల్లో నిర్వహిస్తామని, ఉదయం 9.30 గంటల నుంచి మహిళా అధ్యయన కేంద్రంలో రిజిస్ట్రేషన్ నిర్వహించి, పోటీలు జరుపుతామన్నారు. విజేతలకు వచ్చేనెల 6న నిర్వహించే సబల వర్క్‌షాప్‌లో బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేరు, తరగతి, కళాశాల వివరాలను aucwomenstudies@gmail.com మెయిల్‌కు కూడా పంపవచ్చునని తెలిపారు.


శుభాకాంక్షలు, వ్యాపార,
...దలగు అన్ని రకాల ప్రకటనలు

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

# న్యూస్ 99

తెలుగు దినపత్రిక

VISAKHAPATNAM సంపుటి : 6 సంచిక : 227 మంగళవారం 19 - 7 - 2022 ఎడిటర్ : దొండా రమేష్ పేజీలు : 4 వెల : 1

Simultaneously Published from : VISAKHAPATNAM & Rajahmundry Circulated in
WEST GODAVARI, VIZIANAGARAM, SRIKAKULAM, KRISHNA, GUNTUR, PRAKASAM, KADAPA, NELLORE, KURNOOL, CHITTOR, ANANTAPUR

## 'సవాళ్లను అనుకూలంగా మార్చుకోవాలి'

**విశాఖ, న్యూస్99 :**

**మార్పునకు వాహకాలుగా యువతరం నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య .వి.కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం "లో ఏయూ క్యాంపస్ కాప్స్ బృందానికి నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ నాయకత్వాన్ని అలవరుచుకుంటూ ఇతరులపై ప్రభావం చూపాలన్నారు. బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉండే వారే నాయకత్వానికి అర్హులన్నారు. వైఫల్యాన్ని అనుభవంగా మార్పు చేసుకోవడం ఎంతో అవసరమన్నారు.**



కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వైవిధ్యమైన ఆలోచనలతో సమూహాన్ని నడిపించే సామర్థ్యం కలిగి ఉండాలని సూచించారు. నమ్మకాన్ని నిలుపుకోవడం అన్నింటి కంటే ప్రధాన మన్నారు. ఈ సందర్భంగా ఏయూ క్యాంపస్ కాప్స్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ మాట్లాడుతూ యువతరం నేటి సమాజానికి ఉప యుక్తంగా తమ సామర్థ్యాలను పూర్తిస్థాయిలో విని యోగిస్తూ పని చేయాలన్నారు. సమస్యలను, సవాళ్లను స్వీకరించినప్పుడే వ్యక్తిలో సామర్థ్యాలు ప్రస్ఫుటం అవుతా యన్నారు. కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ మహిళలపై దాడులు, అఘాయిత్యాలు నివారిం చడం ఎంతో అవసరమని, ఈ దిశగా వీరికి అవగాహన తర గతులు నిర్వహిస్తున్నామన్నారు. క్యాంపస్ కాప్స్ లక్ష్యాలను వివరించారు. విభాగాలు, హాస్టల్స్ విద్యార్థినులకు పూర్తి భద్రత, సమస్యల రహితంగా తీర్చిదిద్దడానికి క్యాంపస్ కాప్స్ కృషి చేస్తారన్నారు. ఏయూ క్యాంపస్ కాప్స్ ఎక్స్ అఫీసియో మెంబర్ శారద మాట్లాడుతూ విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులొచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 112 మంది విద్యార్థినులు పాల్గొన్నారు

ఆంధ్రప్రభ

# డాక్టర్ దుర్గాభాయి దేశ్‌ముఖ్ జయంతి




విశాఖఎడ్యుకేషన్, జూలై18(ప్రభన్యూస్)ః డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్113వ పుట్టినరోజు పురస్కరించుకుని ఏయూ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్‌లో యువతులలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ విగ్రహానికి పూలదండ వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వర్క్‌షాప్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా విద్యార్థులకు మద్దుతుగాను, భద్రత క్యాంపస్‌గా మహిళా విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించామన్నారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్రకర్మార్కర్ మాట్లాడుతూ డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఆదర్శవంతురాలన్నారు. మహిళల విద్యకు కృషి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ ఇన్‌చార్జి డైరెక్ డాక్టర్ పి. ఉషా తదితరులు పాల్గొన్నారు.

Date: 19/07/2022, Edition: Visakhapatnam, Page: 15
Source : https://epaper.prabhanews.com/

# 'మార్పునకు వాహకాలుగా యువత'



ప్రత్యేక సంచికను విడుదల చేస్తున్న రిజిస్ట్రార్ కృష్ణమోహన్

**ఏయూ క్యాంపస్:** మార్పునకు వాహకాలుగా యువతరం నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో ఏయూ క్యాంపస్ కాప్స్ బృందానికి నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాల్లాడారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ నాయకత్వాన్ని అందింపుచ్చుకుంటూ ఇతరులపై ప్రభావం చూపాలన్నారు. బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉండే వారే నాయకత్వానికి అర్హులన్నారు. వైఫల్యాన్ని అనుభవంగా మార్పు చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వైవిధ్యమైన ఆలోచనలతో సమూహాన్ని నడిపించే సామర్థ్యం కలిగి ఉండాలని సూచించారు. నమ్మకాన్ని నిలుపుకోవడం అన్నింటి కంటే ప్రధానమన్నారు. ఈ సందర్భంగా ఏయూ క్యాంపస్ కాప్స్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ మాట్లాడుతూ యువతరం నేటి సమాజానికి ఉపయుక్తంగా తమ సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ పని చేయాలన్నారు. సమస్యలను, సవాళ్లను స్వీకరించినప్పుడే వ్యక్తిలో సామర్థ్యాలు ప్రస్ఫుటం అవుతాయన్నారు. కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ మహిళలపై దాడులు, అఘాయిత్యాలు నివారించడం ఎంతో అవసరమని, ఈ దిశగా వీరికి అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. క్యాంపస్ కాప్స్ లక్ష్యాలను వివరించారు. విభాగాలు, హాస్టల్స్‌లో విద్యార్థినులకు పూర్తి భద్రత, సమస్యల రహితంగా తీర్చిదిద్దడానికి క్యాంపస్ కాప్స్ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 112 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

సాక్షి
Tue, 19 July 2022
https://epaper.sakshi.com/c/69271614





# మహిళల రక్షణకు సెయింట్ ఆన్స్ కళాశాలలో క్యాంపస్ కాప్స్:





ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాంపస్ కాప్స్ ను: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ కళాశాల నుండి ఆరుగురు జాతీయ సేవా పథకం వాలంటీర్లు క్యాంపస్ కాప్స్ నాయకత్వ శిక్షణ శిబిరంలో పాల్గొని,మహిళల రక్షణ కు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ పొందారు. ఈ సందర్భంగా వీరిని జాతీయ సేవా పథక ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా ఎస్ హరినాథ్. ఆంధ్ర విశ్వవిద్యాలయ మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డా  పి ఉష. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా సిస్టర్ ప్రేమ కుమారి. కళాశాల ఇతర ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి. వి అంజలీదేవి తదితరులు అభినందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హర్షితా రాణి. సాయి కీర్తన. సోనాలి సాహు. శివాని. గీతిక. దివ్య లు పాల్గొన్నారు,



# 'సవాళ్లను అనుకూలంగా మార్చుకోవాలి'

**విశాఖ, న్యూస్99 :**

**మార్పునకు వాహకాలుగా యువతరం నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య .వి.కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం "లో ఏయూ క్యాంపస్ కాప్స్ బృందానికి నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ నాయకత్వాన్ని అందింపుచ్చుకుంటూ ఇతరులపై ప్రభావం చూపాలన్నారు. బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉండే వారే నాయకత్వానికి అర్హులన్నారు. వైఫల్యాన్ని అనుభవంగా మార్పు చేసుకోవడం ఎంతో అవసరమన్నారు.**




కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వైవిధ్యమైన ఆలోచనలతో సమూహాన్ని నడిపించే సామర్థ్యం కలిగి ఉండాలని సూచించారు. నమ్మకాన్ని నిలుపుకోవడం అన్నింటి కంటే ప్రధాన మన్నారు. ఈ సందర్భంగా ఏయూ క్యాంపస్ కాప్స్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ మాట్లాడుతూ యువతరం నేటి సమాజానికి ఉప యుక్తంగా తమ సామర్థ్యాలను పూర్తిస్థాయిలో విని యోగిస్తూ పని చేయాలన్నారు. సమస్యలను, సవాళ్లను స్వీకరించినప్పుడే వ్యక్తిలో సామర్థ్యాలు ప్రస్ఫుటం అవుతా యన్నారు. కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ మహిళలపై దాడులు, అఘాయిత్యాలు నివారిం చడం ఎంతో అవసరమని, ఈ దిశగా వీరికి అవగాహన తర గతులు నిర్వహిస్తున్నామన్నారు. క్యాంపస్ కాప్స్ లక్ష్యాలను వివరిచారు. విభాగాలు, హాస్టల్స్లో విద్యార్థినులకు పూర్తి భద్రత, సమస్యల రహితంగా తీర్చిదిద్దడానికి క్యాంపస్ కాప్స్ కృషి చేస్తారన్నారు. ఏయూ క్యాంపస్ కాప్స్ ఎక్స్ అఫీసియో మెంబర్ శారద మాట్లాడుతూ విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులొచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 112 మంది విద్యార్థినులు పాల్గొన్నారు

జ్యోతి
తెలుగు దినపత్రిక
శనివారం । 30 । జూలై । 2022

# మహిళా భద్రత,సాధికారతపై ఇంటరాక్టివ్ సెషన్

మహిళా భద్రత,సాధికారతపై ఇంటరాక్టివ్ సెషన్

విశాఖపట్నం చాన్విక జ్యోతిన్యూస్



మహిళల భద్రత మరియు సాధికారతపై రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటరాక్టివ్ సెషన్ ఆంధ్రా యూనివర్సిటీలో మహిళా అధ్యయన కేంద్రం ద్వారా జరిగింది. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శ్రీమతి. ముఖ్య అతిథిగా వాసిరెడ్డి పద్మ హాజరయ్యారు. నార్త్ ఈస్ట్ నుండి డౌన్ సౌత్ వరకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీమతి పద్మా వాసిరెడ్డి మాట్లాడుతూ మహిళసాధికారత, మహిళల భద్రత అనేవి మహిళల గౌరవం, ఆరోగ్యం, సంతోషం, సమానత్వం, మానవ హక్కులను కాపాడడమేనని అన్నారు. ఎలాంటి భయం, సంకోచం లేదా పరిమితి లేకుండా తన స్వంత ఎంపికలు చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉండే శక్తి ప్రతి స్త్రీకి ఉంది. అన్ని రకాల నేరాలు దుర్వినియోగాల నుండి వారిని రక్షించడానికి మహిళా సాధికారత కార్యక్రమాలలో మహిళల భద్రతను నిర్ధారించడం ఒక ముఖ్యమైన భాగంగా మారుతోంది. రాష్ట్రంలో మహిళల రక్షణకు ఏపీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఈకార్యక్రమానికి ఎంపిక చేసిన కళాశాలల విద్యార్థి క్యాంపస్ పోలీసులు హాజరయ్యారు. కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్యాంపస్ కాప్స్, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు. సెషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను పిఓ అండ్ హెచ్ డి ఓ డా. కె. మాణిక్య కుమారి సమన్వయం చేశారు. సెయింట్ జోసెఫ్ కాలేజ్ విద్యార్థులు కీర్తిశ్రీ, నిహారిక, షర్మిలి మరియు ఏంజెలిన్ 'నారీ శక్తి' (మహిళా సాధికారత) అనే అంశంపై శాస్త్రీయ మరియు సెమిక్లాసికల్ నృత్యాలను ప్రదర్శించారు, దీనికి ముఖ్య అతిథి మరియు ఉత్తర భారతదేశం నుండి ప్రత్యేకంగా వచ్చిన ప్రతినిధులందరనుండి గొప్ప ప్రశంసలు అందుకున్నారు. వారు భారతీయ స్త్రీలు ఎదుర్కొనే పోరాటాలను మరియు మహిషాసుర మర్ధినిగా వాటిని విచ్ఛిన్నం చేసే శక్తిని ఎలా పొందారో ప్రదర్శించారు. ఏంజెలిన్ తన "నారీ శక్తి" క్లాసికల్ ప్రదర్శనకు అందరి నుండి ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్సార్. షైజీ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. మహిళాకేంద్రం ఇన్ చార్జి డైరెక్టర్ డాక్టర్ ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిథులకు, విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె.నిర్మల, వైఎస్ ఆర్ సిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.



విజయబావుటా
తెలుగు పక్షపత్రిక
VIJAYABAVUTAA TELUGU FORTNIGHTLY
సంపుటి:13 సంచిక: 6 16-31 జూలై 2022 పేజీలు 8 వెల: రూ. 2/-

# 'క్యాంపస్ కాప్స్'గా శిక్షణ పొందిన సెయింట్ జోసెఫ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**విశాఖపట్నం, విజయబావుటా న్యూస్:** యువతుల సాధికారత కోసం దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఉమెన్ స్టడీ సెంటర్, ఆంధ్రా యూనివర్శిటీ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ 113వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సబల కార్యక్రమాలలో భాగంగా నగర కళాశాలల బాలిక విద్యార్థులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఫర్ ఉమెన్ యొక్క ఎంపిక చేసిన 12 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వారి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.మాణిక్య కుమారి సహాయంతో శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా. ప్రేమ్ కాజల్, దిశ డబ్ల్యుపిఎస్ మరియు ప్రొఫెసర్ పి. రాజేంద్ర కర్మాకర్, ప్రిన్సిపాల్, ఎయు ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యువతులు మరియు మహిళలను మానసిక బలాన్ని మెరుగుపరచడం ద్వారా మహిళల భద్రతలో నిమగ్నమయ్యేలా ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. వారిని స్థానిక మహిళలతో సాంఘికం చేసేందుకు మరియు మహిళా భద్రతా చర్యలపై అవగాహన కల్పించడానికి వారికి శిక్షణ ఇచ్చారు. నిర్భయ చట్టం, మహిళలపై లైంగిక వేధింపుల చట్టం, అనైతిక అక్రమ రవాణా చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, లైంగిక నేరాల నుంచి బాధితులను రక్షించడం, బాధితులకు నిర్భయ ఫండ్ వంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ మహిళా రక్షణ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. అత్యాచారం మరియు హింస నుండి మహిళలకు రక్షణ కల్పించడం. వన్ స్టాప్ సెంటర్‌లు మరియు స్థానిక ఫిర్యాదు కమిటీల (%బాజజ%) హెల్ప్‌లైన్ నంబర్‌లు మరియు %ణ×ూనాూ% యాప్ వంటి భద్రతా యాప్‌ల గురించి కూడా వారికి తెలియజేయబడుతుంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సైజీ విజయవంతంగా శిక్షణ పొందడం మరియు నేటి సమాజంలో మహిళల రక్షణపై అవగాహన కల్పించడం పట్ల విద్యార్థులను అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ 31-7-2022 6

# మహిళా భద్రత మరియు సాధికారతపై ఇంటరాక్టివ్ సెషన్

**జనసముద్రం న్యూస్ విశాఖపట్నం జూలై31:** మహిళల భద్రత మరియు సాధికారతపై ఏపి రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటరాక్టివ్ సెషన్ ఆంధ్రా యూనివర్సిటీలో మహిళా అధ్యయన కేంద్రం ద్వారా జరిగింది. ఏపి మహిళా కమిషన్ చైర్మన్ శ్రీమతి. ముఖ్య అతిథిగా వాసిరెడ్డి పద్మ హాజరయ్యారు. మోర్ట్ ఈస్ట్ నుండి డౌన్ సౌత్ వరకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీమతి పద్మా వాసిరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత, మహిళల భద్రత అనేవి మహిళల గౌరవం, ఆరోగ్యం, సంతోషం, సమానత్వం, మానవ హక్కులను కాపాడడమేనని అన్నారు. ఎలాంటి భయం, సంకోచం లేదా పరిమితి లేకుండా తన స్వంత ఎంపికలు చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉండే శక్తి ప్రతి స్త్రీకి ఉంది. అన్ని రకాల నేరాలు మరియు దుర్వినియోగాల నుండి వారిని రక్షించడానికి మహిళా సాధికారత కార్యక్రమాలలో మహిళల భద్రతను నిర్ధారించడం ఒక ముఖ్యమైన భాగంగా మారుతోంది. రాష్ట్రంలో మహిళల రక్షణకు ఏపీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిక చేసిన కళాశాలల విద్యార్థి క్యాంపస్ పోలీసులు హాజరయ్యారు. కార్యక్రమంలో సెయింట్





జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్యాంపస్ కాప్స్, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు. సెషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను పివో ఎండ్ హెచ్వోడి డా. కె. మాణిక్య కుమారి సమన్వయం చేశారు. సెయింట్ జోసెఫ్ కాలేజ్ విద్యార్థులు కేధశ్రీ, నిహారిక, షర్మిలి మరియు ఏంజెలిన్ 'నారీ శక్తి' (మహిళా సాధికారత) అనే అంశంపై శాస్త్రీయ మరియు సెమిక్లాసికల్ నృత్యాలను ప్రదర్శించారు, దీనికి ముఖ్య అతిథి మరియు ఉత్తర భారతదేశం నుండి ప్రత్యేకంగా వచ్చిన ప్రతినిధులందరనుండి గొప్ప ప్రశంసలు అందుకున్నారు.

వారు భారతీయ స్త్రీలు ఎదుర్కొనే పోరాటాలను మరియు మహిషాసుర మర్ధినిగా వాటిని విచ్ఛిన్నం చేసే శక్తిని ఎలా పొందారో ప్రదర్శించారు. ఏంజెలిన్ తన "నారీ శక్తి" క్లాసికల్ ప్రదర్శనకు అందరి నుండి ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రిన్సిపాల్ డాక్టర్ Sr. షైజీ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. మహిళాకేంద్రం ఇన్ చార్జి డైరెక్టర్ డాక్టర్ ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిథులకు, విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె.నిర్మల, వైఎస్ ఆర్ సిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.

---

బ్రాంచ్‌లో కూడా పూర్తి స్థాయిలో విధులు

# మహిళా రక్షణకు క్యాంపస్ క్యాప్స్

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ



విశాఖఎడ్యుకేషన్, జూలై28(ప్రభన్యూస్): మహిళలకు రక్షణగా క్యాంపస్ క్యాప్స్ నిలుస్తారని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. గురువారం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మహిళల రక్షణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలు అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భాగస్వాములను చేస్తూ క్యాంపస్ క్యాప్స్ ను తయారు చేయడం జరిగిందన్నారు. సైబర్ నేరాల నుంచి అవాంఛనీయ సంఘటనల నుంచి మహిళలను విద్యార్థులను రక్షించడానికి చైతన్యవంతం చేయడానికి క్యాంపస్ కాప్స్ పనిచేయాలన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కెసమ మాట్లాడుతూ మహిళలు టార్గెట్ అవుతుననారన్నారు. కార్యక్రమంలో ఏయూ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి. ఉష, వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా కమీషన్ చైర్‌పర్సన్‌లు, రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా క్యాంపస్ కాప్స్

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

ఏయూక్యాంపస్: మహిళలకు రక్షణగా నిలిచే విధంగా క్యాంపస్ కాప్స్ సేవలు అందిస్తారని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఏయూ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఏయూ టీఎల్ఎన్ సభామందిరంలో 'మహిళల రక్షణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు' అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భాగస్వాములను చేస్తూ క్యాంపస్ కాప్స్‌ను తీర్చిదిద్దామన్నారు. సైబర్ నేరాలు, అవాంఛనీయ సంఘటనల నుంచి మహిళలు, విద్యార్థులను రక్షించడానికి, చైతన్యవంతం చేయడానికి క్యాంపస్ కాప్స్ పనిచేస్తారన్నారు.

ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ నేడు అనేక సంఘటనల్లో మహిళలు బాధితులుగా మారుతున్నారన్నారు. మహిళల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ చట్టాలను తయారు చేసి అమలు చేస్తోందన్నారు. మానవ అక్రమ రవాణాను నియంత్రించడం, తద్వారా లైంగిక వేధింపులు, దాడులను నివారించాలన్నారు. ఏయూ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, భద్రతకు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లు, రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న వాసిరెడ్డి పద్మ

# మహిళలకు రక్షణగా క్యాంపస్ కాప్స్

▸▸ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



ప్రసంగిస్తున్న మహిళా కమిషన్ ఛైర్మన్ పద్మ

**వెంకోజీపాలెం, జూలై 28:** మహిళలకు రక్షణగా క్యాంపస్ కాప్స్ నిలుస్తారని రాష్ట్ర మహిళా కమిషనర్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. ఏయూ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో టీఎల్ఎన్ సభా మందిరంలో 'మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. క్రమ శిక్షణ కలిగిన విద్యార్థులను భాగస్వాములను చేస్తూ క్యాంపస్ కాప్స్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. సైబర్ నేరాల నుంచి, అవాంఛనీయ సంఘటనల నుంచి మహిళలను, విద్యార్థులను రక్షించడానికి, చైతన్యవంతం చేయడానికి క్యాంపస్ కాప్స్ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లు, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

nnedaily@gmail.com RNI No. APTEL / 2018 / 75411

నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

NATIONAL NEWS EXPRESS TELUGU DAILY 30-7-2022

# మహిళా భద్రత మరియు సాధికారతపై ఇంటరాక్టివ్ సెషన్






విశాఖపట్నం,ఎన్ఎన్ఇ న్యూస్: మహిళల భద్రత మరియు సాధికారతపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటరాక్టివ్ సెషన్ ఆంధ్రా యూనివర్సిటీలో మహిళా అధ్యయన కేంద్రం ద్వారా జరిగింది. ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ ముఖ్య అతిథిగా వాసిరెడ్డి పద్మ హాజరయ్యారు. నార్త్ ఈస్ట్ నుండి డౌన్ సౌత్ వరకు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పద్మా వాసిరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత, మహిళల భద్రత అనేవి మహిళల గౌరవం, ఆరోగ్యం, సంతోషం, సమానత్వం, మానవ హక్కులను కాపాడడమేనని అన్నారు. ఎలాంటి భయం, సంకోచం లేదా పరిమితి లేకుండా తన స్వంత ఎంపికలు చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉండే శక్తి ప్రతి స్త్రీకి ఉంది. అన్ని రకాల నేరాలు మరియు దుర్వినియోగాల నుండి వారిని రక్షించడానికి మహిళా సాధికారత కార్యక్రమాలలో మహిళల భద్రతను నిర్ధారించడం ఒక ముఖ్యమైన భాగంగా మారుతోంది. రాష్ట్రంలో మహిళల రక్షణకు ఏపీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు.

ఈ కార్యక్రమానికి ఎంపిక చేసిన కళాశాలల విద్యార్థి క్యాంపస్ పోలీసులు హాజరయ్యారు. కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్యాంపస్ కాప్స్, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు. సెషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను పీఓ & హెచ్ఓడీ డా. కె. మాణిక్య కుమారి సమన్వయం చేశారు. సెయింట్ జోసెఫ్ కాలేజ్ విద్యార్థులు కేధశ్రీ, నిహారిక, షర్మిలి మరియు ఏంజెలిన్ 'నారీ శక్తి' (మహిళా సాధికారత) అనే అంశంపై శాస్త్రీయ మరియు సెమిక్లాసికల్ నృత్యాలను ప్రదర్శించారు, దీనికి ముఖ్య అతిథి మరియు ఉత్తర భారతదేశం నుండి ప్రత్యేకంగా వచ్చిన ప్రతినిధులందరనుండి గొప్ప ప్రశంసలు అందుకున్నారు. వారు భారతీయ స్త్రీలు ఎదుర్కొనే పోరాటాలను మరియు మహిషాసుర మర్దినిగా వాటిని విచ్ఛిన్నం చేసే శక్తిని ఎలా పొందారో ప్రదర్శించారు. ఏంజెలిన్ తన "నారీ శక్తి" క్లాసికల్ ప్రదర్శనకు అందరి నుండి ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఆర్ షైజీ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. మహిళాకేంద్రం ఇన్ చార్జి డైరెక్టర్ డాక్టర్ ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు.

అతిథులకు, విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె.నిర్మల, వైఎస్ ఆర్ సిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.





## మహిళల రక్షణపై 'సెయింట్ ఆన్స్ కళాశాల క్యాంపస్ కాప్స్' అవగాహన

**విశాలాంధ్ర -మల్కాపురం:** మహిళల రక్షణకు, భద్రతకు, వారికి ఉన్న ప్రత్యేక హక్కుల పరిరక్షణకు క్యాంపస్ కాప్స్ దోహదపడుతున్నాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం కళాశాలలో కౌమార బాలికలకు క్యాంపస్ కాప్స్ చే మహిళా రక్షణకై తీసుకోవలసిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ మహిళలకు సమానమైన పనికి సమాన వేతనం పొందే హక్కు ఉందని, ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉందని, ఉచిత న్యాయ సహాయాన్ని పొందే హక్కు మరియు జీరో ఎఫ్ ఐ ఆర్ హక్కు ఉన్నాయని, ఏ మహిళను కూడా రాత్రిపూట అరెస్టు చేయరాదు అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్ సభ్యులైన హర్షిత, దివ్య, గీతిక, సాయి కీర్తన, సోనాలి, శివాని మొదలైన వారు చార్టుల సహాయంతో మహిళల సమస్యలపై, మహిళలకు గల చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జాతీయ సేవా పథకం అధికారులు వై అనసూయదేవి, వి.అంజలీదేవి అభినందించారు.

ABN ఆంధ్రజ్యోతి

## మహిళల రక్షణకు క్యాంపస్ క్యాప్స్

**మల్కాపురం:** మహిళల రక్షణకు, భద్రతకు, వారికి వున్న ప్రత్యేక హక్కుల పరిరక్షణకు క్యాంపస్ క్యాప్స్ దోహద పడతాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రొగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో బాలికలకు క్యాంపెస్ క్యాప్స్చే రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సు నిర్వహించారు. మహిళలకు పనికి తగ్గ వేతనం పొందే హక్కుతో పాటు ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉందన్నారు. ఉచిత న్యాయ సహాయాన్ని పొందే హక్కు, జీరో ఎఫ్ఐ ఆర్ హక్కులున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు హర్షిత, దివ్య, గీతిక, సాయి కీర్తన, సోనాలి, శివానీ, తదితరులు మహిళ సమస్యలు, చట్టాలపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, ఎన్ఎస్ఎస్ అధికారులు అనసూయదేవి, అంజలిదేవి, తదితరులు పాల్గొన్నారు.

Date : 28/07/2022 EditionName : Visakhapatnam
PageNo : 9

# సెయింట్ ఆన్స్ కళాశాల క్యాంపస్ కాప్స్ ఆధ్వర్యంలో...

## మహిళల రక్షణ పై అవగాహన సదస్సు



మహిళల రక్షణకు. భద్రతకు వారికి ఉన్న ప్రత్యేక హక్కుల పరిరక్షణకు క్యాంపస్ కాప్స్ దోహదపడుతున్నాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం కళాశాలలో కౌమార బాలికలకు క్యాంపస్ కాప్స్ చే మహిళా రక్షణకై తీసుకోవలసిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ...మహిళలకు సమానమైన పనికి సమాన వేతనం పొందే హక్కు ఉందని. ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉందని. ఉచిత న్యాయ సహాయాన్ని పొందే హక్కు మరియు జీరో ఎఫ్ ఐ ఆర్ హక్కు ఉన్నాయని, ఏ మహిళను కూడా రాత్రిపూట అరెస్టు చేయరాదని ఆమె అన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్ సభ్యులైన హర్షిత. దివ్య. గీతిక. సాయి కీర్తన. సోనాలి. శివాని మొదలైన వారు చార్టుల సహాయంతో మహిళల సమస్యలపై, మహిళలకు గల చట్టాలపై అవగాహన కలిగించారు. కేంద్ర రాష్ట్ర మహిళా కమిషన్లు మహిళల రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయని వారన్నారు. ప్రతి మహిళ దిశ యాప్ ను తన మొబైల్లో ఇన్స్టాల్ చేసుకోవాలని అన్నారు. తాము హాస్టల్లో వివిధ క్లాసుల్లో మహిళా రక్షణపై అవగాహన కలిగిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి. జాతీయ సేవా పథకం అధికారులు వై అనసూయదేవి. వి అంజలీదేవి అభినందించారు,







# ఘనంగా దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ జయంతి

**సీతంపేట, జూలై 15:** ద్వారకానగర్ గాయత్రి కళాశాలలో బాబాపు సేవా సంఘం ఆధ్వర్యంలో దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ 113వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన 12 మంది పేద విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ స్కాలర్‌షిప్స్‌ను అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రాయూనివర్సిటీ దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ పిట్ట ఉష మాట్లాడుతూ మహిళా సాధికారతకు దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ చేసిన కృషిని తెలిపారు.



దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బాబాపు సేవా సంఘం ప్రతినిధులు

ఈ కార్యక్రమంలో గాంధీ సెంటర్ అధ్యక్షులు ఆచార్య వి.బాలమోహన్ దాస్, కార్యదర్శి వై.రమణి, డాక్టర్ ఎ.సాయిబాల, సీహెచ్ జయశ్రీ, జాయింట్ సెక్రటరీ జగదాంబ, సీహెచ్ సుభద్ర, కాంచన, సూర్యలక్ష్మి, వేదావతి, గౌరీశంకర్, డాక్టర్ జ్యోతి వతి, ప్రగడ రాజగణపతి తదితరులు పాల్గొన్నారు.

# AU students turn 'Campus Cops'

## Varsity launches initiative along with Mahila Commission to further women's safety

STAFF REPORTER
VISAKHAPATNAM

In a novel move, Andhra University initiated a programme titled 'Campus Cops' for women's safety on the campus.

A 15-member team of girl students from various departments have been roped in as 'campus cops'. The team members can be approached by girl students in case of any issue related to women's safety and security.

The programme was launched by AP Mahila Commission chairperson Vasireddy Padma along with Vice Chancellor P.V.G.D. Prasad Reddy and Assistant Commissioner of Police (Disha) G. Prem Kajal at YVS Murthy Auditorium on Wednesday. The guests unveiled the T-shirts of the 'Campus Cops' on Wednesday.



A.P. Mahila Commission chairperson Vasireddy Padma and AU V-C P.V.G.D. Prasad Reddy launching the policing initiative at YVS Murthy Auditorium in Visakhapatnam on Wednesday.

During the launch, Ms. Padma said that such an initiative was launched for the first time in the State. Prof. Prasad Reddy said that the team would work to increase confidence and instill a sense of security among the girl students.

Director of Durgabhai Deshmukh Centre for Women's Studies Dr. P. Usha said that the programme was launched following instructions from the AP Women's Commission.

AU already has Internal Complaints Committee (ICC) to resolve issues of girl students and staff. Appointing students as 'Campus Cops' would give the girl students the confidence to approach them without hesitation or stigma.

The 'Campus Cops' will bridge the gap between the ICC and the students, she said, adding that after any issue is brought to light, the ICC would handle it either by taking the help of the Women's Commission or the police.

"As of now, 15 girls were appointed as campus cops. A training programme will be conducted for them on various Acts related to women's safety and steps being taken by the State government for women's safety. From the next academic year, we would increase the number of campus cops and cover all departments in the varsity," she said.

## జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా

# బాలికలకు బహుమతుల ప్రధానం




**సమాజహిత న్యూస్, విశాఖపట్నం** : 16 వ జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా ధరణి సంస్థ, చైల్డ్ రైట్స్ అండ్ యూ (క్రై) ఆధ్వర్యాన బాలికలకు దొండపర్తి జీవిఎంసి కె.యెన్, ఎం.జి.హెచ్ స్కూల్ లో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన ఆంధ్రా యూనివర్సిటీ సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ బాల బాలికలను సమాన దృష్టితో పెంచాలని, విద్య ద్వారా బాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తద్వారానే బాల్యవివాహాలు అరికట్టడం, బాలికల అక్రమ రవాణా ఎదుర్కోగలమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాము మాట్లాడుతూ డిజిటల్ విద్య, సాంకేతిక విద్యలను బాలికలు అంది పుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి సంస్థ కార్యదర్శి బి.హరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ రమాదేవి, సాయిలక్ష్మి, ఐశ్వర్య, పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ, నిత్య తదితరులు పాల్గొన్నారు.

# కేఎన్ఎం హైస్కూల్‌లో బాలికా దినోత్సవం




**విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు**

**తాటిచెట్లపాలెం:** జీవీఎంసీ 42వ వార్డు రైల్వే న్యూకాలనీలోని కేఎన్ఎం గరల్స్ హైస్కూల్‌లో బుధవారం ధరణి సంస్థ, చైల్డ్ రైట్స్ ఫర్ యూ(క్రై)లు సంయుక్తంగా జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలికలకు చిత్రలేఖనం, వక్తృత్వం, తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏయూ సెంటర్ ఫర్ వుమెన్ స్టడీస్ డైరెక్టర్ పి.ఉష మాట్లాడుతూ బాలబాలికలను సమాన దృష్టితో పెంచాలని సూచించారు. విద్య ద్వారా బాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని, తద్వారా బాల్య వివాహాలు అరికట్టడం, బాలికల అక్రమ రవాణా నివారణ సాధ్యమవుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రాము మాట్లాడుతూ డిజిటల్, సాంకేతిక విద్యలను బాలికలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి సంస్థ కార్యదర్శి బి.హరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ రమాదేవి, సాయి లక్ష్మి, ఐశ్వర్య, పాఠశాల సిబ్బంది గ్లోరి, నిత్య, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్

మంగళవారం 7 మార్చి 2023

పెన్ పవర్

# రాంకీ హబ్ లో ఘనంగా అంతర్జాతీయ

# మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ ఫార్మాసిటీ ఎండి. డా"పి.పి. లాల్ కృష్ణ






**పరవాడ (పెన్ పవర్) మార్చ్ 6:** రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం రాంకీ హబ్ కార్యాలయ ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా మొదట రోజు ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలను రాంకీ మహిళా సాధికారత పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా"పి.పి.లాల్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు ఫార్మా రంగంలో కూడా అభివృద్ధి చెందారన్నారు. ఫార్మా రంగంలో తొమ్మిది వేల నుండి పదివేల మంద మహిళలు పనిచేస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో వైద్య ఆరోగ్య రంగంలో ఉన్న మహిళలు చేసిన కృషిని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్టే వారి మీద వేధింపులు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని సెంటర్ ఫర్ మహిళా స్టడీస్ డైరెక్టర్ శ్రీమతి ఉష ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రోజుల్లో మహిళలపై సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని మహిళలు దీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ మరింత అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జెనిత్ ఇంజనీరింగ్ కంపెనీ డైరెక్టర్ శ్రీ వింధ్య పేర్కొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన మహిళలకు రాంకీ మహిళా సాధికారత పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామ్ కి ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా" కె.శ్రీకాంత్, శ్రీనివాస్, మ్యాక్స్ అధ్యక్షురాలు రాజేశ్వరి, వివిధ ఫార్మా కంపెనీలు చెందిన ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





ఈనాడు
epaper.eenadu.net

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



శంకర్ ఫౌండేషన్‌కు చెందిన పద్మావతిని సత్కరిస్తున్న దృశ్యం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫార్మాసిటీ హబ్ వద్ద సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశాఖ ఫార్మాసిటీ ఎండీ డాక్టర్ లాల్‌కృష్ణ వేడుకలను ప్రారంభించారు. ఫార్మాసిటీలో సుమారు 9 వేల మంది మహిళలు పని చేస్తున్నారన్నారు. సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఉషా మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ వేధింపులు ఎక్కువయ్యాయని మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జెసీత్ ఇంజినీరింగ్ సంస్థ ఎండీ వింధ్య మాట్లాడుతూ మహిళలు ఇప్పటికే అన్నిరంగాల్లో రాణిస్తున్నారని మున్ముందు మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 30 మంది మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె.శ్రీకాంత్, శ్రీనివాస్, మాక్స్ అధ్యక్షురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న మహిళలతో ఫార్మాసిటీ ఎండీ లాల్‌కృష్ణ

Date : 07/03/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# ఫార్మా రంగంలో మహిళా వికాసం

- రాంకీ ఎండీ లాల్‌కృష్ణ
- ఘనంగా మహిళా దినోత్సవాలు ఆరంభం



మహిళలకు పురస్కారాలు అందజేస్తున్న మహిళ స్టడీస్ డైరెక్టర్ ఉషా, రాంకీ ఎండీ లాల్‌కృష్ణ

**పరవాడ:** రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫార్మాసిటీ రాంకీ కమర్షియల్ హబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను సోమవారం ఎండీ డాక్టర్ లాల్‌కృష్ణ సోమవారం ప్రారంభించారు. తొలి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు ఫార్మా రంగంలో కూడా దూసుకుపోతున్నారన్నారు. విశాఖ ఫార్మాసిటీలో సుమారు 9 వేల మంది మహిళలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వీరు కోవిడ్ సమయంలో కనబర్చిన సేవలు అమోఘమని ఎండీ లాల్‌కృష్ణ ప్రశంసించారు. సెంటర్ ఫర్ మహిళా స్టడీస్ డైరెక్టర్ ఉషా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న తరుణంలో కూడా మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ వేధింపులను ధైర్యంగా ఎదుర్కోవడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జెనిత్ ఇంజినీరింగ్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ వి.సంధ్య మాట్లాడుతూ మహిళలు భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఫార్మా పరిశ్రమలో విశేష ప్రతిభ కనబర్చిన పలువురు మహిళలను సత్కరించి రాంకీ మహిళా సాధికారిత పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె.శ్రీకాంత్, శ్రీనివాస్, మ్యాక్స్ అధ్యక్షురాలు రాజేశ్వరి, ఫార్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

Date: 07/03/2023, Edition: Visakhapatnam(Pendurthi), Page: 11
Source : https://epaper.sakshi.com/

విశాలవిశాఖ

నిజం మా నైజం | విలువలతో.. విజ్ఞతతో... | తెలుగుదినపత్రిక

Published From Visakhapatnam-531019,Main Office : 8-51,Ray nagar,Amaravathi

# రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



విశాలవిశాఖ (పరవాడ) :

మార్చి 8 వ తారీఖు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి రామ్‌కి ఫౌండేషన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా సోమవారం విశాఖ ఫార్మసిటీ హబ్ నందు మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తూ వివిధ ప్రభుత్వ ఇతర మరియు ఫార్మా కంపెనీలు నందు అత్యంత ప్రతిభను కనపర్చిన మహిళలకు రామ్‌కీ మహిళా సాధికారత పురస్కారాన్ని చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ అయినటువంటి డాక్టర్ పి.పి లాల్‌కృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినట్లు, ఫార్మా రంగంలో కూడా ఎంతగానో అభివృద్ధి చెందారని చెప్పడంజరిగింది. విశాఖ ఫార్మా సిటీ నందు కూడా సుమారు 9000 నుండి పదివేల మంది వరకు మహిళలు పనిచేస్తున్నట్లుగా తెలియజేశారు కోవిడ్ టైంలో చేసిన సేవలు ప్రశంసనీయమైనది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ సెంటర్ ఫర్ మహిళా స్టడీస్ శ్రీమతి ఉషా మాట్లాడుతూ మనంఎంతగానో మహిళలు అభివృద్ధి చెందుతున్నారని అలాగే మహిళలపై వేధింపులు కూడా అధికంగా అవుతుందని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో సైబర్ వేధింపులు కూడా ఎక్కువ అయ్యావని, దీనికి మహిళలందరూ జాగ్రత్తగా మెలగాలని, ధైర్యంగా ఎదుర్కోవాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి జెనీత్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వింధ్య గారు మాట్లాడుతూ మహిళలు ఇప్పటికే అన్ని రంగాలలో ప్రతిభను కనపరచడం అలాగే ఇంకా మహిళలు ఇంకా ఎంతో సాధించవలసిఆవశ్యకత ఉందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్‌కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె. శ్రీకాంత్ , శ్రీనివాస్ మరియు మ్యాక్స్ అధ్యక్షురాలు రాజేశ్వరి మరియు ఇతర ఫార్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సాధికారత పురస్కారాన్ని అందజేస్తున్న ఏయూ ప్రొఫెసర్ ఉషా

**పరవాడ, మార్చి 6:** రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక విశాఖ ఫార్మా సిటీ కమర్షియల్ హబ్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఏయూ ప్రొఫెసర్ ఉషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ, ఫార్మా పరిశ్రమల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన మహిళలకు రామ్‌కీ మహిళా సాధికారత పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మా ఎండీ పీపీ.లాల్‌కృష్ణ, జెనిత్ ఇంజనీరింగ్ పరిశ్రమ ఎండీ వింధ్య, రామ్‌కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె.శ్రీకాంత్, శ్రీనివాస్, రాజేశ్వరి, ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెన్ వాయిస్

ప్రజల కోసం వినిపిస్తాం మా కలం గళం

TELUGU MONTHLY

తెలుగు మాసపత్రిక


## రాంకీ పౌండేషన్ ఆద్వర్యంలో

# అంతర్జాతీయ మహిళాదినోత్సవం

పెనవాయిస్ (పరవాడ) :

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినట్లు, ఫార్మా రంగంలో కూడా ఎంతగానో అభివృద్ధి చెందారని విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ అయినటువంటి డాక్టర్ పి.పి లాల్‌కృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి రామ్‌కి ఫౌండేషన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా సోమవారం విశాఖ ఫార్మసిటీ హబ్ నందు మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తూ వివిధ ప్రభుత్వ ఇతర మరియు ఫార్మా కంపెనీలు నందు అత్యంత ప్రతిభను కనపర్చిన మహిళలకు రామ్‌కీ మహిళా సాధికారత పురస్కారాన్ని చేయడం జరిగింది. . విశాఖ ఫార్మా సిటీ నందు కూడా సుమారు 9000 నుండి పదివేల మంది వరకు మహిళలు పనిచేస్తున్నట్లుగా తెలియజేశారు కోవిడ్ టైంలో చేసిన సేవలు ప్రశంసనీయమైనది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ సెంటర్ ఫర్ మహిళా స్టడీస్ శ్రీమతి ఉషా మాట్లాడుతూ మనంఎంతగానో మహిళలు అభివృద్ధి చెందుతున్నారని అలాగే మహిళలపై వేధింపులు కూడా అధికంగా అవుతుందని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో సైబర్ వేధింపులు కూడా ఎక్కువ అయ్యావని, దీనికి మహిళలందరూ జాగ్రత్తగా మెలగాలని, ధైర్యంగా ఎదుర్కోవాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి జెనీత్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వింధ్య గారు మాట్లాడుతూ మహిళలు ఇప్పటికే అన్ని రంగాలలో ప్రతిభను కనపరచడం అలాగే ఇంకా మహిళలు ఇంకా ఎంతో సాధించవలసిఆవశ్యకత ఉందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్‌కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె. శ్రీకాంత్ , శ్రీనివాస్ మరియు మ్యాక్స్ అధ్యక్షురాలు రాజేశ్వరి మరియు ఇతర ఫార్మా ప్రతినిధులు పాల్గొన్నారు.



బుధవారం 15 మార్చి 2023

# పెందుర్తి

| తెరపై ఈనాడు | గోపాలపట్నం సినిమాలు |
|---|---|
| పెందుర్తిలో.. | నరసింహ: 65 జంతు ప్రపంచం |
| లక్ష్మీకాంత్ | శ్రీనరసింహ : సార్ |
| స్క్రీన్-1: 65 జంతు ప్రపంచం | సౌజన్య : సీఎస్ఐ సనాతన్ |
| స్క్రీన్-2: సార్ | సుకన్య : వాల్తేర్ వీరయ్య |
| | మౌర్య : వీరసింహారెడ్డి |

## నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో ఉన్న 33/11కేవీ సబ్‌స్టేషన్ చాలాకాలంగా మరమ్మతులకు గురయ్యింది. 4 పాత బ్రేకర్స్ స్థానే కొత్త బ్రేకర్స్ అమర్చడానికి రూ. 32లక్షలు వెచ్చించినట్లు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జి.సురేష్‌బాబు తెలిపారు. వీటిని మార్చడం వల్ల నాణ్యమైన విద్యుత్తును అందించడానికి వీలు పడుతుందని ఆయన అన్నారు.

## నిర్వహణ నైపుణ్యం..
# పని ప్రదేశంలో చాకచక్యం

మహిళా నిర్వాహకులకు నిపుణుల సూచనలు



కార్యశాలలో పాల్గొన్న అతిథులు, మహిళా అధ్యాపకులు

పెందుర్తి, న్యూస్‌టుడే

ఉద్యోగ విధులు నిర్వహించే మహిళలు పని ప్రదేశంలో నిర్వహణ నైపుణ్యాలను పెంచుకోవడంతో పాటు చాకచక్యంగా వ్యవహరించడం నేర్చుకుంటే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా సాగిపోవచ్చని నిపుణులు సూచించారు. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం 'కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ ఉమెన్ మేనేజర్స్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్' అనే అంశంపై రెండు రోజుల కార్యశాల ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపల్ ఎన్.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రా విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ సంచాలకురాలు డాక్టర్ పి.ఉష, బిట్స్ పిలానీ అతిథి అధ్యాపకురాలు డాక్టర్ ఐఎస్‌వీ.మంజుల, విశాఖ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలు రహీమున్నీసా బేగం అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాలతో పాటు మరో ఆరు ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

### అధ్యాపకులు విద్యార్థులతో స్నేహంగా మెలగాలి..



యుక్త వయస్సు పిల్లలతో అధ్యాపకులు స్నేహపూర్వంగా మెలగాలి. విద్యార్థులు తల్లిదండ్రులతో కన్నా ఉపాధ్యాయులు, అధ్యాపకులతోనే ఎక్కువ సన్నిహితంగా ఉంటారు. వారికి మెంటార్స్‌లా వ్యవహరిస్తే భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడంలో మార్గదర్శకులవుతారు. విద్యార్థులు కూడా తమ మనోభావాలను వారితో పంచుకుంటారు. తద్వారా వారికి ఏమైనా సమస్యలుంటే తెలుసుకుని పరిష్కారానికి సహకరించవచ్చు. ఇటీవల ఆత్మహత్యలు, ఇతర అవాంఛనీయ ఘటనలు పెరిగిపోయిన నేపథ్యంలో విద్యార్థులు, అధ్యాపకుల మధ్య స్నేహపూర్వక బంధం మేలు చేస్తుంది. పని ప్రదేశంలో వేధింపులు, ఇతర ఘటనలకు సంబంధించి అంతర్గత పరిష్కార వేదికలున్నాయి. జిల్లాస్థాయి వేదికలు కూడా ఉన్నాయి. వాటిని మహిళా ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవచ్చు.

**– డాక్టర్ పి.ఉష, ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ సంచాలకురాలు**

### భావోద్వేగాలను తెలివిగా సమన్వయం చేసుకోవాలి..



పని ప్రదేశంలో మహిళా ఉద్యోగులు భావోద్వేగాలను తెలివిగా సమన్వయం చేసుకోవాలి. కోపం, ఒత్తిడి, అసహనం వంటివి ఎవరికి వారే సరి చూసుకోవాలి. వాటిని సమతుల్యం చేసుకోవడానికి ప్రయత్నించాలి. మనలో కలిగిన ఉద్వేగాలు ఎప్పుడు ఉత్పన్నమవుతున్నాయి..? ఎందుకు వస్తున్నాయి..? దానికి దారితీసే పరిస్థితులను అంచనా వేయడం ద్వారా తగ్గించుకునేందుకు ఆలోచన చేయవచ్చు. మహిళలు విజయంతో పాటు ఆనందాన్ని కూడా సాధించాలి. అందుకు తమను తాము బలోపేతం చేసుకోవడానికి తమ ఆలోచనలను విశ్లేషించుకుని సంస్కరించుకోవాలి. **–డాక్టర్ ఐఎస్‌వీ.మంజుల, బిట్స్ పిలానీ అతిథి అధ్యాపకురాలు**

### నైపుణ్యాలను పెంచుకోవాలి..



మహిళలు పనిలో రాణించడానికి నైపుణ్యాలను పెంచుకోవాలి. కొవిడ్-19 తర్వాత ఉపాధ్యాయుల పని 'హైబ్రిడ్ మోడ్'లో సాగింది. అత్యాధునిక సాంకేతికత, విద్యార్థుల సామర్థ్యాల వల్ల ఉపాధ్యాయుల యోగ్యతలను పెంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ పరిణామాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. బోధన, మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్, పరిశోధన వంటి అంశాల్లో నైపుణ్యాలు పెంచుకోవడం అవశ్యకంగా మారింది. బోధన శైలిని మార్చుకోవడం, బోధించేది ఆచరణాత్మకంగా ఉండడం, ప్రాజెక్టుల శిక్షణ వంటివి ఉపయోగకరంగా ఉంటాయి. **–రహీమున్నీసా బేగం, విశాఖ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలు**